




నేటి దినపత్రిక ఉత్తరాంధ్ర **సూర్య**

www.suryaa.com

మంగళవారం 9-4-2024 పేజీలు 9

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం - విజయనగరం - శ్రీకాకుళం







## తొలి విడత ఎన్నికల ప్రచారం

# సూపర్ సక్సెస్

- ప్రజా స్పందన అనూహ్యం.. వెంట నడిచిన మీ అందరికీ కృతజ్ఞతలు

- 25న నామినేషన్, అదే రోజు భారీ బహిరంగ సభ

: ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: తొలి విడత ప్రచారం పరుగులు పెట్టించి ప్రజలచే బ్రహ్మ రథం పట్టించిన పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం పోలాకి రోడ్డున ఉన్న ఎస్.ఎల్.వి.డి కళ్యాణ మంటపంలో నరసన్నపేట, పోలాకి మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 21 పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. అన్నీ గ్రామాల్లో క్యాడర్ అంతా కలిసికట్టుగా మొదటి విడత ప్రచారంలో పాల్గొని, విజయవంతం చేసారని ప్రజలచే ప్రేమాభిమానాలు చూపించారని పేర్కొన్నారు. ఉగాది రోజు సాయంత్రం నుండి 12 రోజులపాటు మళ్లీ రెండవ విడత ప్రచార కార్యక్రమం మొదలవుతుందని మిగతా 2లో

## ప్రశాంత్ కిషోర్‌ను

# ఏకిపారేసిన 'బొత్స'



విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: ప్రముఖ ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్(పీకే)పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు కోసమే ప్రశాంత్ కిషోర్ ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతు న్నాడని, లీడర్ అంటే ప్రజల దృష్టిలో వైఎస్ జగన్ అనే విషయా న్ని గుర్తించాలని పీకేకు మంత్రి బొత్స హితవు పలికారు. విశాఖలో సోమవారం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ, ప్రశాంత్ కిషోర్ ఏం మాటా ్లడుతున్నాడో అర్థం కావడం లేదు. లీడర్‌కు, ప్రొవైడర్‌కు కూడా పీకేకు తేడా తెలియడం లేదా? సీఎం జగన్ మో హన్ రెడ్డి ఓ మిగతా 2లో

# విశాఖ రైల్వే స్టేషన్‌లో కుంగిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి

- యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం - 3,4 ప్లాట్‌ఫాంలకు రావాల్సిన రైళ్లు 4, 5 కు మళ్లింపు - కొత్త లిఫ్టులను తెరవాలని డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఆదేశం





విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: విశాఖ రైల్వే స్టేషన్‌లో గేట్ నంబర్ 03 సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి సోమవారం కుంగిపోవడంతో మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఈ కారణంగా తూర్పు కోస్తా రైల్వేలోని మిగతా 2లో

## ప్రచారంలో దూసుకుపోతున్న కొత్తపల్లి గీత

### పార్వతీపురంలో జన హారతి



పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: అరకు పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజల ప్రచార నినాదాలతో పార్వతీపురం హోరెత్తింది. ఈ సందర్భంగా గీతకు ఉమ్మడి పార్టీల శ్రేణులు సోమవారం సాదర మిగతా 2లో

## పాతపట్నం రాజకీయాల్లో

# కొనసాగుతున్న అనిశ్చితి

- లెక్కతేలని పాతపట్నం దేశం పంచాయితీ

- ముందుకు సాగుతున్న మామిడికి కాలడ్డుతున్న.. భంగపడిన కొంతమంది దేశం వర్గం నేతలు



కొత్తూరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: పాతపట్నం నుంచి వచ్చే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను అధికార ప్రతిపక్ష పార్టీ లు ప్రకటించి చాలా రోజులు గడిచినా రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. అధికార పార్టీ అభ్యర్థి గా ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ప్రతిపక్ష తెలుగుదేశం అభ్యర్థి గా మామిడి గోవిందరావు పేర్లు ప్రకటించిన తర్వాత ఆయన ప్రచారం ముమ్మరం చేశారు. మొట్ట మొదటి సారిగా కొత్తూరు మండలం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అనుచరులను కలసి తనకు మద్దత్తు ఇవ్వాలని కోరుతూ ప్రచారం చేశారు. కలమట అనుచరులుగా ఉన్న గెడ్డవలస కామలాకరరావు, వసప న్యాయవాది వి సుధాకరరావు, ఏ మాధవరావు, వాన సర్వేశ్వరరావు, మాతల గాంధీ, కొత్తూరు కు చెందిన నేతలు మామిడి కి మద్దత్తు పలికారు. కలమట అనుచరులు కొత్తూరు మండలంలో పలువురు నేతలు మామిడికి జై కొట్ట డం తో కలమట వర్గంలో అలజడి మొదలైంది. ఈ నేపథ్యం మిగతా 2లో

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కే.కే రాజు



మర్రిపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: కొత్త అమావాస్య సందర్భంగా జీవీఎంసీ 53 వ వార్డు పరిధి ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద ఉన్న నూకాంబిక అమ్మవారిని సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు దర్శించుకుకొని, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు మిగతా 2లో

## 36 మంది వాలంటీర్లు

# మూకుమ్మడి రాజీనామా

- కురుపాం నియోజకవర్గ కేంద్ర పరిధిలో

- ప్రజాసేవ అవకాశం లేని ఉద్యోగం మాకొద్దు

- నియోజకవర్గంలో కూటమి పార్టీకి భారీ షాక్



పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రం కురుపాం మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన 36 మంది వాలంటీర్లు మూ కుమ్మడి గా స్వచ్ఛందంగా సోమవారం సాయంత్రం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో నకు అందజేశారు. ఇంత పెద్ద ఎత్తున వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి అందుకు ప్రధాన కారణంగా తెలుగుదేశం పార్టీ మిగతా 2లో

## 10న అన్నవరం నుంచి ప్రచారం

- 18న భారీ ర్యాలీతో నామినేషన్

- భీమిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా



విశాఖపట్నం,, ఏప్రిల్ 8: భీమిలి కూటమి ఎమ్మెల్యే అభర్థి గంటా శ్రీనివాస రావు ఎన్నికల ప్రచార జోరు పెంచారు. ఈ నెల 10న అన్నవరం గ్రామం నుంచి ప్రచారం చేపడతానని, 18న నామినేషన్ వేస్తానని సోమవారం ప్రకటించారు. జనసేన సమన్వయంతో రాష్ట్రం మొత్తానికి గుర్తుండి పోయేలా భీమిలిలో తాను మెజారిటీ సాధిస్తానని స్పష్టం చేశారు. మద్య నిషేధ మిగతా 2లో

## నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో

# పశ్చిమ వైసీపీ అభ్యర్థి ఆడారి



విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: పశ్చిమ నియోజకవర్గం, 40 వ వార్డు అధ్యక్షులు గుండుకు నాగేశ్వరరావు, 63 వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, ఇన్చార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ మిగతా 2లో

# వైసీపీ ఓటమే కూటమి లక్ష్యం

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి - ఉమ్మడి పార్టీల సమన్వయకర్తల సమావేశంలో పాల్గొన్న దక్షిణ నియోజకవర్గం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ



విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: వైసీపీని అంతమొందించడమే ఉమ్మడి పార్టీల లక్ష్యం అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల మిగతా 2లో

## నిఘా పెంచండి

### సీజర్స్‌పై దృష్టి సారించాలి

### జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు లావాదేవీలు, రవాణా జరగకుండా నిఘా పెంచాలని వివిధ శాఖల జిల్లా అధికారులను, జిల్లా ఎన్నికల అధికారి మిగతా 3లో






## దోబూచులాడుతున్న

# పాలకొండ జనసేన సీటు

- జయ కృష్ణా..? పడాల భూదేవా.? తేలాల్సి ఉంది

- ఆశావాహుల నడుమ ఉగాది ఉత్కంఠ

పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి విషయంలో స్పష్టత రాక నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు అయామయంలో పడ్డారు. కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి టికెట్ కేటాయించడం జరిగింది. ఆ పార్టీలో క్షేత్రస్థాయిలో చెప్పుకోదగ్గ నాయకుడు లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ నుండి ఇంతవరకు టికెట్ ఆశించిన నిమ్మక జయకృష్ణ పడాల భూదేవులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకొని అక్కడ కూడా సీటు కోసం పోటీ పడుతున్నారు. దీంతో జనసేన పార్టీలో కూడా ఆశావాహులు నడమ టికెట్ పోటీ అనివార్యం అయ్యింది. వారం రోజుల క్రితం పిఠాపురం టూర్ లో జనసేనాని పవన్ కళ్యాణ్ సమక్షంలో జయకృష్ణ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆ రోజుల్లో ఆయనకే టికెట్ ఖరారు అవుతుందని ఆయన వర్గీయులు ప్రచారం చేసుకోవడం చంకలు గుద్దుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా సోమవారం అనకాపల్లి ప్రచారంలో సడన్ గా పడాల భూదేవి తన వర్గంతో కలిసి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జనసేన పార్టీలో కండువా కప్పుకున్నారు. దీంతో ఆశావాహుల వారి వర్గీయుల టెన్షన్ మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. ఒకవైపు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నలుమూలల తమ ప్రచార హక్కులను పెంచుకుంటూ అభ్యర్థి వి కళావతి ముందుకు దూసుకుపోతున్న మిగతా 2లో




## తొలి విడత ఎన్నికల ప్రచారం

# సూపర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండవ విడత ప్రచార కార్యక్రమాన్ని కూడా అదే ఉత్సాహంతో కలిసి పనిచేసే విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 25 నామినేషన్ దాఖలు చేసిన రోజున భారీ బహిరంగసభ ఉంటుందన్నారు. అలాగే త్వరలో పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర కూడా ఉంటుందని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని కోరారు. రానున్న నెల రోజులు పాటు పార్టీ శ్రేణులు ఏ అరమరికలు లేకుండా నిబద్ధతతో కష్టపడి పనిచేసి పార్టీ విజయం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సారి పార్లమెంట్ స్థానం మనం కొట్టితీరాలని, అందరూ రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ధమా బుస్ ప్రచారం ప్రారంభించిందన్నారు. ఎక్కడోదగ్గర ఐదుగురికి కండువాలు వేసి 150 మంది చేరారని చెప్పుకునే దుస్థితిలో ఉన్నారని ఆయన ఆక్షేపించారు.

తెలుగుదేశం పార్టీ ఎన్ని దొంగ ఎత్తులు తప్పుడు ప్రచారాలు చేసినా కూడా ప్రజల్లో జగన్ నినాదం బలంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఎందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండుఓట్లును ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయించాల న్నారు. జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు అలుపెరుగని కృషి చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ధర్మాన రామదాస్, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎ సిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, తోట అప్పారావు, కలగదండు తాతారావు, పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి కుమార్, కణితి క్రిష్ణారావు, జేసి ఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, కణతి సత్తిబాబు, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, సవర శైలజ, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాబాజి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సవర శైలజ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగుడు జోగారావు శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు, పాగోటి గోవిందరావు, రెంటి కోట త్రినాధరావు, పోలాకి నర్సిం హామూర్తి, తోపాటు నరసన్నపేట, పోలాకి మండలాల సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కిషోర్‌ను

# ఏకిపారేసిన 'బొత్స'

(మొదటి పేజీ తరువాయి)

లీడర్, చంద్రబాబు నాయుడు ఓ ప్రొవైడర్. చంద్రబాబు చేసేది మేనేజ్ మెంట్.. బ్రోకరిజం. అందుకే చంద్రబాబు నుంచి ప్యాకేజీ తీసుకుని మరి చంద్రబాబు కోసం పీకే మాట్లాడుతున్నాడు. పీకే ప్యాకేజీ తీసుకుంటారు. ఇచ్చిన వాళ్లు ఇంద్రుడు, చంద్రుడు అని పొడుగుతారు. ఇప్పటివరకు బీహార్‌లో ఏం చేశావు?(పీకేను ఉద్దేశించి..). ఎందుకు అక్కడి ప్రజలు నిన్ను వెనక్కి పంపించారు. అసలు చంద్రబాబు పాలనపై పీకే ఎం దుకు మాట్లాడడం లేదు. పీకే ఏది మా ట్లాడితే.. అది మొదటి పేజీలో వేసి ఎల్లో మీడియా ఆనందపడుతోంది. జనం ఇవ్వేం నమ్మరు. ప్రజల దృష్టిలో లీడర్ అంటేనే జగన్. సీఎం జగన్ అంటే ప్రజలకు ఒక ధైర్యం. ఆయన ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నా రనే విషయం పీకే గుర్తించాలి అని మంత్రి బొత్స కౌంటర్ ఇచ్చారు.

**ప్రయోజనాల కోసం ఫిర్యాదు చేశారు?**

ఎన్నికల ఐపీఎస్‌లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చే శారు. ఏ ఉద్దేశంతో ఐపీఎస్‌లపై తప్పుడు ఫిర్యాదు లు చేశారు. ఐపీఎస్‌లకు రాజకీయాలు అంట గట్టడం సరి కాదు. అసలు ఎవరి ప్రయోజనాల కోసం ఈ ఫి ర్యాదు చేశారు? ప్రతిపక్ష కూటమి బొత్స నిలదీశారు.

## పాతపట్నం రాజకీయాల్లో

# కొనసాగుతున్న అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

లో కార్యకర్తల అభీష్టం మేరకు ఇండిపెండెంట్ గా పోటీచేస్తానని ప్రకటించిన తర్వాత కలమట నియోజకవర్గం లో ఆందోళన ఉధృతం చేసిన తర్వాత పార్టీ కేంద్ర కార్యాలయానికి కలమట పిలిపించి సంప్రదించారు. మూడు రోజుల తర్వాత కబురు చేస్తామని అధిష్టానం ఇచ్చిన గడువు ముగిసింది. అధిష్టానం నిర్ణయం ప్రకటించక పోవడంతో నియోజకవర్గం వర్గం దేశం కార్యకర్తల్లో గందరగోళం పరిస్థితులు చోటుచేసుకొన్నాయి. నామినేషన్లు పర్వం దగ్గర పడుతుండడం తో నియోజకవర్గం వర్గంలో ఆందోళన ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. పదవ తేదిన కొత్తూరు,11న హిరమండలం,12 న పాతపట్నం లో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిసింది. ఇప్పటి మామిడి కొత్తూరు మండలంలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. వసప, కుంటిభద్ర, సిర్సువాడ పంచాయితీలో ప్రచారం చేపట్టారు. కలమట తన నిర్ణయం తీసుకోవడం తో వైసీపీ లో ఒక వర్గాన్ని టిడిపి లో చేర్చడానికి అధిష్టానం సన్నాహాలు ప్రారంభించింది.ఇందులో భాగంగా బహిష్కృత నేత తులసీ వర ప్రసాదరావు, తన నియోజకవర్గం అనుచరులతో యం పి రామ్మోహన్నానాయుడు కొత్తూరు వస్తున్నట్లు తెలిసింది.వైసిపీ నుండి సస్పెండైన తులసీ వర్గం నేతలతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వాసనీయ ం. ఆమె చర్చలు జరిపిన నేతలలో ఒక్క కుంటిభద్ర యం పి టి సి ప్రతినిధి నాగేశ్వరరావు తప్ప మిగిలిన వారు మద్దత్తు ఇవ్వడానికి అంగీక రించలేదని సమాచారం. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం రాజకీయం గా ఎమ్మెల్యే కు దూరంగా ఉంటున్న కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ రావు, వైసీపీ నేత గోగుల వరప్రసాదరావు నాయుడు, గ్రంధాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్ తో మద్దత్తు కోసం జరిపిన చర్చలు సఫలం కాలేదన్న సమాచారం. చర్చల్లో ఎమ్మెల్యే నిర్ధిష్టమైన హామీ ఇవ్వలేదని తెలిసింది.అందుచేత ఆరోజు నిర్వహించాల్సిన మీడియా సమావేశం రద్దు చేసినట్లు గోగుల అనుచరులు తెలియజేశారు. క్రాంగ్రెస్ అభ్యర్థి గా కొప్పురోతు వెంకటరావు ను ఎంపిక చేసింది. ఆయన కూడ నేటివరకు ప్రచారం కు శ్రీకారం చుట్టలేదు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో కుంగిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి

(మొదటి పేజీ తరువాయి)

వాల్టెయిర్ డివిజన్ విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ యాక్సెస్‌లో తాత్కాలిక మార్పులు చేసింది. ప్రయాణీకుల భద్రత, కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి కొనసాగుతున్న నిర్వహణ ప్రయత్నాలలో భాగంగా సోమవారం ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని తాత్కాలికంగా మూసివేశారు. ఈ మూసివేత వల్ల ప్రయాణికులకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ఇతర రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లను ఉపయోగించుకోవాలని డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన సీనియర్ అధికారులతో కలిసి కుంగిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రాంతాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులతో కలసి బ్రిడ్జి నిర్వహణ కార్యకలాపాలను సమీక్షించారు. మెయింటెనెన్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. స్టేషన్‌లో ఎక్కే దిగే విషయంలో ప్రయాణికులకు సరైన మార్గదర్శకత్వం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమయంలో, ప్లాట్‌ఫారమ్ నంబర్ 3, 4 వద్దకు రావాల్సిన కొన్ని రైళ్లు ఇతర ప్లాట్‌ఫారమ్‌లకు మళ్లించారు. తదనుగుణంగా స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్ మార్పులకు సంబంధించిన ప్రకటనలు చేయబడతాయి. అయితే, ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించేందుకు రైలు సర్వీసులు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయి. ప్రయాణీకుల సౌకర్యాన్ని నిర్ధారించే ప్రయత్నాలలో, ప్రజల ఉపయోగం కోసం ప్లాట్‌ఫారమ్ నం. 4 మరియు 5లో కొత్త లిఫ్టులను తెరవాలని డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. రైల్వే కార్యకలాపాల భద్రత, విశ్వసనీయతను నిర్ధారించడానికి ఈ నిర్వహణ పనులు చాలా కీలకమైనవి కావడంతో ప్రయాణీకుల సహకారం అందించాలని కోరారు.

# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కే.కే రాజు

(మొదటి పేజీ తరువాయి)

అందరి మీద ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ బాబ్జి, సోషల్ మీడియా కో కన్వీనర్ సదరం జ్ఞానేష్, సీనియర్ నాయకులు హనుమంతు, జోష్ణ, చిన్న, ఆలయ ధర్మకర్త దివంగత బడబందుల రమణ కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 36 మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ లు వాలంటీర్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అనునిత్యం అవమానిస్తూ వస్తున్నారని వారి చర్యలు మూలంగా ఎన్నికల కమిషన్ ప్రజాసేవ కార్యక్రమాల నుండి ముఖ్యంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుండి తమను దూరం చేసి సేవకు నోచుకోకుండా చేశారని ప్రజాసేవకు అవకాశం లేని ఉద్యోగాలు తమకు అవసరం లేదని త్రోణప్రాయంగా తెదించి రాజీనామాలకు సిద్ధపడ్డామని అనంతరం తమ అభిప్రాయాలను విలేకరులు వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ల బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయంగా తమని ఉసిగొల్పలేదని అధికార పార్టీగా విధులను అప్పగించలేదని కేవలం క్షేత్రస్థాయిలో ప్రజా సేవ కోసమే నియమించబడి ఆ సేవలోనే పనిచేసే తప్ప పార్టీ పరంగా ఏనాడు పనిచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి నిబద్ధత కలిగిన వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తట్టుకోలేక ప్రభుత్వం ప్రజాసేవ నుండి తమని దూరం పెట్టడంతో బాధతో ఉద్యోగాలకు రాజీనామా చేశామని తెలిపారు.

**నియోజకవర్గంలో కూటమి పార్టీకి భారీ షాక్..**

కురుపాం నియోజకవర్గంలో రాష్ట్రంలోనే మొదటిసారిగా ఇంతమంది ఒలంటీర్లు మూకమ్మడి రాజీనామా చేయడంతో తెలుగుదేశం జనసేన భాజపా కూటమి పార్టీకి భారీ షాక్ తగిలినట్లు అయింది. వాళ్లంతా రాజీనామా చేస్తూ విపక్ష పార్టీలపై దుమ్మెత్తి పోయడంతో వారి భావవ్యక్తీకరణ వెనుక ఉన్న ఆలోచన చెప్పకనే చెప్పారు. దీంతో కురుపాం నియోజకవర్గ కేంద్రంలో రాజకీయ పార్టీలు ఒక్కసారిగా ఆలోచనలో పడ్డాయి అనడంలో సందేహం లేదు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో జిల్లాలో ఇంకా ఎంత మంది వాలంటీర్లు రాజీనామా చేసి విపక్ష కూటమికి ఝలక్ ఇస్తారో అన్న అనుమానంలో ఆయా పార్టీలు పడ్డాయి.

# ప్రచారంలో దూసుకుపోతున్న కొత్తపల్లి గీత

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికాయి. ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు రోడ్డు పొడవునా హారతులు పట్టారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన గీతకు మహిళలు, స్థానిక ప్రజలు భారీ విజయం తెచ్చిపెడతామని మాటిచ్చారు. అనంతరం గీత మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ మూకలు ఎలాంటి దౌర్జన్యాలు చేశారో ప్రజలు గమనించాలని, కేంద్ర నిధుల్ని వినియోగించుకొని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో స్టికర్లు అంటిస్తున్నారని. ప్రధాని మోడీ హయాంలో కోవిడ్ వ్యాక్సిన్ విశ్వవ్యాప్తంగా అందించారని గుర్తు చేశారు. డబ్బు వెదజల్లి ఓట్లు కొనే ఆలోచనలో వైసీపీ అధినేత పెత్తందార్లుగా చలామణి అవుతున్నారని, ప్రజా వ్యతిరేక ఓటు చీలకుండా మూడు పార్టీలూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా గీత పిలుపునిచ్చారు.

## నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో

# పశ్చిమ వైసీపీ అభ్యర్థి ఆడారి

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో మం గళవారం శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవా రిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రా రంభించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు వైఎస్ఆర్సిపి అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ ఓటమే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయకర్తల సమావేశం జరిగింది .ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ మేమందరం ఒకే తాటి మీదకు వచ్చి ఉమ్మడి అభ్యర్థి వంశీని పార్లమెంట్ అభ్యర్థి భరత్ ను గెలిపించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు .రాష్ట్రం ఇప్పటికే అప్పుల్లో కూరుకు పోయిందనీ మరొక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్నే అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి మీద మూడు నాలుగు లక్షల రూపాయలు అప్పు జగన్ చేశారని ఆరోపించారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు నాయకత్వం అవసరమని అన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మంచి రోజులు వస్తాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మానభంగాలు హత్యలు దోపిడీలు తో శాంతిభద్రతలు కరువు అయ్యాయని అన్నారు మద్యం నిషేధం చేస్తానని చెప్పి ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు తెరిపించి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు దాచుకున్న డ్వాక్రా డబ్బు మీద కూడా అప్పు చేసిన పరిస్థితి దేశంలో ఎక్కడా కూడా లేదని అన్నారు. ఆఖరికి ఇసుక కూడా పరిస్థితి ఏర్పడిందని చెప్పారు దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలి... ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి అనే ఏకైక లక్ష్యంతో మూడు పార్టీలు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిరోజు బటన్ నొక్కాల్సిన అవసరం లేదు మా పిల్లలకు ఉద్యోగాలు వస్తే చాలు కరెంట్ బిల్లులు పెంచకుండా ఉంటే చాలు అని కోరుకుంటున్నారని అన్నారు. విశాఖపట్నం నీ టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామని అన్నారు విశాఖపట్నంలో అయితే ఒక ఉద్యోగం కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు ఒక్కసారి ఛాన్స్ అన్నందుకు ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు ప్రజలు ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి ఇంకా ముప్పై రోజులే మిగిలి ఉందని అన్నారు కొత్త సంవత్సరంలో చంద్రబాబు నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఈ క్రొత్త సంవత్సరం పేరు క్రోధి గా పిలవబడుతున్న తరుణంలో క్రోధి అంటే కోపం ఆ కోపాన్ని ఈ సంవత్సరంలో జగన్ రెడ్డి మీద చూపించి వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించే విధంగా మనమందరం పనిచేయాలని అన్నారు వైసిపి దొంగ ఓట్లను నమోదు చేశారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## దోబూచులాడుతున్న

# పాలకొండ జనసేన సీటు

(మొదటి పేజీ తరువాయి)

తరుణంలో కూటమి నుండి ఇంతవరకు అభ్యర్థి ఖరారు కాక అనిచ్చితి లో టిడిపి జనసేన బిజెపిలో ఉన్నాయి. దీంతో విపక్ష కూటమి ప్రచారంలో ఆమడ దూరంలో ఉన్నట్లు చెప్పక తప్పని పరిస్థితి. అసలే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎన్నికల్లో అభ్యర్థి ఎంపిక ఆలస్యం అవుతుండడంతో శ్రేణుల్లో నిరాశ నిస్పృహలు చోటుచేసుకుంటున్నాయి. అయితే జనసేన ఆసవాకుల్లో ఎవరికి వారే తమకే టిక్కెట్ దొరుకుతుందన్న నమ్మకంతో వారి వారి అనుచర వర్గాలతో క్షేత్రస్థాయిలో ప్రచార కార్యక్రమాలకు పూనుకుంటున్నారు. ఎవరిది మా వారికి ఉన్నప్పటికీ ఆసవాల్లో మాత్రం ఉగాది ఉత్కంఠ బలంగా ఉందని వేరే చెప్పనక్కర్లేదు. ఈనెల 13న ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నందున ఈలోగా అంటే మరో 3,4 రోజుల్లో జనసేనని ఎవరికో ఒకరికి టికెట్ ఖరారు చేస్తారని ఆలోచనలో రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి పవన్ కళ్యాణ్ ఎవరి నుదుట తిలకం దిద్ది ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తారో వేచి చూడాల్సిందే.

# 10న అన్నవరం నుంచి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హామీ నెరవేర్చని సీఎంను ఎన్నికల ప్రచారంలో నిలదీయండని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన ఎన్డీఏ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జన సైనికులు, టీడీపీ కార్యకర్తల్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తే మనం అనుకున్న భారీ మెజారిటీ లక్ష్యాన్ని సాధించుకోగలమని గంటా తన కార్యకర్తలకు సూచించారు. మోడీ నాయకత్వం, చంద్రబాబు విజన్, పవన్ కల్యాణ్ చరిష్మా ఇవన్నీ కలిపి రాష్ట్రంలో అత్యధిక సీట్లతో ఎన్డీఏను అధికారంలోకి తీసుకువస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే విధ్వంసం ప్రారంభించారని ఆరోపించారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని శ్మశానంగా మార్చారని, టీడీపీ 80శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టు ను ఈ ఐదేళ్లలో 4శాతం కూడా పూర్తి చేయలేదని, ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వే జోన్ వంటి అంశాల్ని ఈ ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు.

**ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా?**

ఈ ఐదేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమను కూడా వైసీపీ నేతలు తీసుకు రాలేకపోయారని, 15 శాతం హామీల్ని అమలు చేయలేకపోయిన జగన్ 99శాతం నెరవేర్చినట్టు ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని గంటా ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్య నిషేధం అమలు చేయకపోతే 2024ఎన్నికల్లో ఓట్లడగనని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారో సమాధానం చెప్పాలమన్నారు. నాసిరకం మద్యం తాగిన అనేక మంది అనారోగ్యం పాలవుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని, మద్య నిషేధంపై మాట తప్పిన జగన్ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ప్రజలంతా నిలదీయాలన్నారు. ఫ్లెక్సీలో జనసేన ఫోటోల విషయంలో దొర్లిన చిన్న పొరపాటు, సాంకేతిక సమస్యే అని, అలాంటివి భవిష్యత్తులో పునరావృత్తం కావని హామీ ఇస్తున్నామన్నారు. జనసేన పార్టీ భీమిలి ఇంచార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సును కాదని రాష్ట్ర శ్రేయస్సు కోసం నిలబడిన పవన్ కల్యాణ్ మాట జన సైనికులం ఎవరూ జవదాటమన్నారు. గౌరవం కోరుకునే వాళ్లు జన సైనికులని, తనకిస్తున్న గౌరవాన్నే జన సైనికులందరికీ ఇవ్వాలన్న నా అభిమతాన్ని గంటా అర్థం చేసుకున్నారన్నారు.

గంటా విజయం టీడీపీతో పాటు జనసేన, బీజేపీలకు కూడా అంతే ముఖ్యమన్నారు. గంటా భారీ విజయానికి తాము దేనికైనా రెడీ అని హామీ ఇచ్చారు. టీడీపీకి వ్యతిరేకంగా తనను రెచ్చగొట్టాలని కొన్ని శక్తులు ప్రయత్నించాయని, కానీ పవన్ మాటే మా మాట అనుకునేవాళ్లం కాబట్టే ఆ ప్రయత్నాలు సఫలం కాలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, మాజీ మంత్రి అప్పల నరసింహరాజు, మాజీ ఎమ్మెల్యే కర్రి రాము, బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిల్డ్రన్ ఎరీనాలో ఉగాది వేడుకలు

## జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాని కి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ఉగాది వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని వివరించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఛాంబరు లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం 09.00గం. లకు కార్యక్రమాలు ప్రారంభమై 11.00 గం.లతో ముగుస్తాయని అన్నారు. తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకల్లో తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రధారణలో జిల్లా అధికారులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో పంచాంగ పఠనం, సాంప్రదాయ నృత్యాలు, వేద పండితులు, అర్చకులకు సత్కారం, ఉగాది పచ్చడి పంపిణీ వంటి తదితర కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస ఫణి, రెవెన్యూ డివిజనల్ అధికారి డి. హుస్సేన్ సాహెబ్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి డా. జి.జయదేవి, ఏపీటిడిసి జాయింట్ మేనేజర్ హరిరామ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## తెలుగు ప్రజలందరికి

# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## ఎన్‌డిఎ అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత




(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

ప్రజలంతా తెలుగు సంవత్సరాది ఉగాది నుండి సుఖసంతోషాలతో వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఎన్‌డిఎ అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత పేర్కొన్నారు. ఇప్పటివరకు వైసిపి రాక్షస పాలనతో మగ్గిపోతున్న మనందరికీ వచ్చె ఉగాది నాటికి... ఏపిలో కూడా బిజెపి, టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావాలన్నారు. నిజమైన ప్రజాపాలన రావాలని ఆకాంక్షిస్తున్నానని వివరించారు. కేంద్రంలో తిరిగి బిజెపి విజయకేతనం ఎగురవేసి తిరిగి నరేంద్ర మోడీ గారి చల్లని పాలతో భారతదేశం సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుతున్నానన్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ నుంచి బిజెపి కూటమి అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో అరకు ఎంపీగా మరోసారి గెలిపించాలని మీ అందరిని వినయక పూర్వకంగా కోరుకుంటున్నట్టు వివరించారు. మరోసారి మీ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనసేనలోకి తోట నగేష్



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. విశాఖ జిల్లాకు చెందిన సీనియర్ నేత తోట నగేష్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ కన్వీనర్‌గా, విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా, పాయకరావుపేట ఇన్‌చార్జిగా, ఎంపీటీసీ, నామవరం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా..ఇలా ఎన్నో పదవులు అధిరోహించారు. ఉమ్మడి ఏపీలో తొలిసారి ఆయన పాయకరావుపేటలో ఏసీ గ్రంథాలయం ఏర్పాటు చేయించారు. పేటలో బాలికల కోసం హైస్కూల్, కళాశాలేర్పాటు చేయించారు. హెటిరో కంపెనీ పైప్‌లైన్ పోరాటంలో మత్స్యకారులకు మద్దతు తెలిపారు. ఆయన కుటుంబీకుల్లో రాజకీయ వారసులున్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

## ఏఆర్వో, జేసీ కె.మయూర్ అశోక్



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

సార్వత్రిక ఎన్నికల వేళ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధి,అంకితభావంతో నిర్వర్తించాలని తూర్పు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబరులో నామినేషన్లు, పోస్టల్ బ్యాలెట్, సమస్యత్మాక పోలింగ్ స్టేషన్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

సమస్యాత్మాక, అత్యంత సమస్యత్మాక పోలింగు స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వినియోగించు కునే పోస్టల్ బ్యాలెట్, నామినేషన్ల ప్రక్రియపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన మద్యం సీసాలు సీజ్

**బొబ్బిలి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో లోగల వివిధ చోట్ల మద్యం అక్రమంగా రవాణా చేయబడుతుందనే సమాచారం మేరకు 70 మద్యం సీసాల ను సిఐ ఎం. నాగేశ్వరరావు సీజ్ చేశారు.బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ న శ్రీ.ఎం. నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ పోలీస్ వారు మరియు శ్రీ. జి. లోవరాజు, ఎస్ ఐ ఎఫ్ పోలీస్ మరియు సిబ్బందితో నిర్వహించిన దాడుల్లో బలిజిపేట మెయిన్ రోడ్ వద్ద అలజంగి గ్రామానికి చెందిన యాండ్రపు శ్రీనివాసరావు అనే వ్యక్తి రూ.9100/- విలువ గల 70 మద్యం బాటిల్ తో సోమవారం పట్టు పడడం జరిగింది. అదేవిధంగా చర్చి సెంటర్ వద్ద గొల్లపల్లి గ్రామానికి చెందిన భోగాది సత్యనారాయణ రూ.6,110/- విలువగల 47 మద్యం బాటిల్సతో, ప్రసాద్ నగర్ కాలనీలో కోమటిపల్లి గ్రామానికి చెందిన రైతు సింహాచలం రూ.3900/- విలువ గల 30 మద్యం బాటిల్ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. అనంతరం ముద్దాయిలను అదుపులోకి తీసుకొని, మొత్తం 147



మద్యం బాటిల్ మరియు మూడు టూవీలర్లు సీజ్ చేసి, ముద్దాయిలపై కేసు నమోదు చేయడం జరిగింది.

## 31 మద్యం సీసాలు సీజ్, వ్యక్తి అరెస్టు



**పాచిపెంట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** 31 మద్యం సీసాలతో వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై పి నారాయణ రావు తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దు గల పి కోనవలస పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం వాహనాలును తనిఖీలు చేస్తుండగా 31 మద్యం సేసాలను అక్రమం గా తరలిస్తుండగా పాంచాలి గ్రామానికి చెందిన పసుమర్తి కోటేశ్వరరావు తండ్రి పేరు ఈశ్వరరావు ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. సదరు వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 31 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై వెంట ఏ ఎస్ ఐ బి ముసలయ్య ఉన్నారు.

## రూ.38 కోట్లు శ్రీనిధి రుణాలు వెలుగు

## ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్



**రామభద్రపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది జిల్లాలో బొండ్లపల్లి గజపతినగరం దత్తి రాజేరు రామభద్రపురం బడింగి మెంటాడ బొబ్బిలి మండలాల్లో శ్రీనిధి పథకం కింద డ్వాక్రా మహిళలకు 38.30కోట్లు రుణాలు అందించామని వెలుగు వేరియా కోఆర్డినేటర్ బి రవికుమార్ తెలిపారు మండల వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ఆడిటింగ్ ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ6బీ465 మంది మహిళలకు ఈ రుణాలు అందించి వివిధ యూనిట్లను నేలకొల్పమని తెలిపారు అలాగే శ్రీనిధి రుణాలు కూడా శత శాతం రికవర్ అయ్యామన్నారు ఈ ఏడాది ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జీవనోపాధిలా కోసం 98 మందికి 25.53 కోట్లు విడుదల చేశామని తెలిపారు డ్వాక్రామహిళలు ఈ రుణాలతో జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు ఈ సమావేశంలో బాడింగి వెలుగు ఏపిఎం భాగ్యలక్ష్మి బొబ్బిలి ఏపీఎంశ్రీనివాస రావు రామభద్ర పురం. ఏ పి. యము రత్నకుమార్.. సీ సి లు.బాలకృష్ణ.

## ట్యాంకర్లతో నీటి సరఫరా



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపద పంచాయతీలో ట్యాంకర్ లతో సర్పంచ్ పిలక బృందాదేవి రవికుమార్ రెడ్డి ఇంటింటికి మంచినీటిని సరఫరా చేయించారు. ట్యాంకర్ల ద్వారా నౌపద గ్రామంలో ప్రతి వీధికి మంచి నీటినీ సరఫరా చేశారు. మోటర్ మరమ్మతుల వలన కుళాయి ద్వారా సరఫరా చేయలేకపోతున్నామన్నారు. మోటార్ మరమ్మతులు పూర్తయినంతవరకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తున్నామన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కె కె రాజు



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నియోజవర్గం 26వార్డు లో అక్కయ్యపాలెం మహారాణి పార్లల్ జంక్షన్ బొడ్డేటి కిరణ్ గారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవంలో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారు కొత్త అమావాస్య మహోత్సవం సందర్భంగా 48వార్డు పలనాటి కోలనిలో జాగరపు అప్పారావు గారు మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటు డ్రింక్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారు కొత్త అమావాస్య మహోత్సవం సందర్భంగా 48వార్డు న్యూ శ్రీనివాసనగర్లో సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు మంజిగా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్,జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, బగతి విజయ్,బులుసు జగదీష్, నీలిరవి, వసంతల అప్పారావు,రేవతి రావు,కర్రీ రామారెడ్డి, అంబటి శైలేష్ , పీలా అనురాగ్, రవిబాబు, శేషు, పాండవ శ్రీను,మరియు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమక్షంలో ఉగాది శుభాకాంక్షలు



**బొబ్బిలి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** వీర బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు ఆధ్వర్యంలో ట్రెజరర్ వి.ఎన్.శర్మ పర్యవేక్షణ లో బొబ్బిలి పాత కోటలో గల కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఏర్పాటు పై కూలంకుషంగా చర్చ జరిగినది. అనంతరం అధ్యక్షులు అడ్వాన్స్ గా స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సభ్యులందరూ వారి పరివారములతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం పరిసర ప్రాంత మాజీ సైనికులందరూ పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు

**బొబ్బిలి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి మండలం గొర్లి.సీతారాంపురం పంచాయితీకి అనుసంధానమైనటువంటి సుమారు 70 ఎస్టీ కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన సమక్షంలో కోటలో చేరారు. అలాగే విజయపురి గ్రామము నుండి సుమారుగా 40 ఎస్టీ కుటుంబాలు,కాశిందొరవలస మరియు మోసూరువలస గ్రామాల నుండి సుమారు 40 కుటుంబాలు గొర్లి ఈశ్వరప్రసాద్ (గొర్లి సీతారాంపురం సర్పంచ్), జన్ని.ఆదియ్య (కాశిందొరవలస ఉప సర్పంచ్) గార్ల ప్రోద్భలంతో బొబ్బిలి కోటలో కి వచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ గారైన గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో చేరారు. బొబ్బిలి మండల ముఖ్య నాయకులైనటువంటి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యద ర్శి అల్లాడ.భాస్కరరావు,,మండలపార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బొబ్బిలి నియోజకవర్గం సర్పంచుల అధ్యక్షుడు సింగనపల్లి ఈశ్వరరావు, సబ్బాన. వెంకటరమణ (మాజీ సర్పంచ్),భీమవరపు.గోవిందరావు ,ప్రతాపరావు.కేశవరావు



,గేదెల.నరసింహులు గార్ల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీ లోకి రావడం జరిగింది. వీరందరికీ గౌరవ శ్రీ బేబినాయన తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.

# నిఘా పెంచండి

# సీజర్స్‌పై దృష్టి సారించాలి

నాగలక్ష్మి ఆదేశించారు. సీజర్స్ పెంచి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. జిల్లా స్థాయి విజిలెన్స్, ఇఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) నోడల్ ఆఫీసర్ల సమావేశాన్ని కలెక్టర్ తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో అన్ని రకాల ప్రలోభాలను అరికట్టడానికి నిఘా పెంచాలని ఆదేశించారు. నగదు, మద్యం, వివిధ రకాల పరికరాలు, వస్తువులు, వస్త్రాలు, ఆభరణాల అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, పరికరాలు, వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. గత ఎన్నికలతో పోలిస్తే, జిల్లాలో ఇప్పటివరకు జరిగిన సీజర్స్‌పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.17.84 లక్షల నగదు, 29,148 లీటర్ల మద్యం, రూ.29.35 లక్షల విలువైన డ్రగ్స్, రూ.10.38 లక్షల విలువైన లోహపరికరాలు,రూ.31.01 లక్షల విలువైన వివిధ రకాల వస్తు సామగ్రి కలిపి మొత్తం సుమారుగా రూ.1,17,32,501 విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేయాలని, నిఘాను విస్తృతం చేయాలని ఆదేశించారు. ఆర్పీఎఫ్, జీఆర్పి సిబ్బంది కూడా అప్రమత్తం కావాలని సూచించారు. ముఖ్యంగా మద్యం విక్రయాలు, అక్రమ రవాణాపై దృష్టి పెట్టాలని సూచించారు. మద్యం విక్రయాలు పెరిగిన చోట, కారణాలను ఆరా తీయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ క్రియాశీలం కావాల్సిన అవసరం ఉందన్నారు.



భారీ నగదు లావాదేవీలపై ఆదాయపు పన్ను శాఖాధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి దీపిక, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నోడల్ ఆఫీసర్లు ఏఎస్పి అస్మా పర్వీన్, సిపిఓ పి.బాలాజీ, ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ అరుణకుమారి, జెడ్‌పి సిఇఒ కె.శ్రీధర్‌రాజా, ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఎన్‌వి రమణ, ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటిండెంట్ డివిజి రాజు, సిజిఎస్‌టి సూపరింటిండెంట్ ఎఎస్ఎల్ శర్మ, ఎస్‌జిఎస్‌టి సూపరింటిండెంట్ పిబి వల్లి, ఏఎల్‌డిఎం వైడి ప్రత్యూష, ఎఫ్ఆర్ఓ బి.అప్పలరాజు, ఇన్‌కమ్‌టేక్స్ అధికారి జెవి రమణ, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి: డిఎస్పీ శ్రీనివాసరావు

**బొబ్బిలి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ లో గల పాత బొబ్బిలి జంక్షన్ వద్ద, బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, శ్రీ. పి. శ్రీనివాసరావు, డీఎస్పీ సోమవారం వాహన చోదకులతో రహదారి భద్రత సూచనలు చేయటం జరిగింది. ముఖ్యంగా వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు అన్ని పాటించి యాక్సిడెంట్ ద్వారా సంభవించే ప్రమాదాలను, మరణాలను అరికట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పోలీస్



స్టేషన్ ఎస్.ఐ శ్రీ. జి. లోవరాజు, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మద్దత్తు పునరాలో చిస్తాం

### కొత్తూరు యంపిపి భర్త రమేష్ వెల్లడి

**కొత్తూరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయానికి తాము కష్టపడి పనిచేస్తామని సాక్షి పత్రిక లో వచ్చిన వార్త లో వాస్తవం లేదని, కొత్తూరు యంపి పి సవర సావిత్రి భర్త సవర రమేష్ విలేఖర్లు కు పంపిన వీడియో ద్వారా ఖండించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి వచ్చి తన విజయానికి కృషి చేయాలని కోరడం వాస్తవమేనని, యంపిపిగా తాము ఒక్కరమే నిర్ణయం తీసుకోలేమని ఉగాది పోయి న తర్వాత యంపిటిసి లతో సంప్రదించి నిర్ణయం తీసుకొన్న తర్వాత మద్దత్తు విషయం తెలియజేస్తామని తెలియజేస్తామని చెప్పగా తమ మాటలు వక్రీకరించి పేపర్లో వచ్చిన వార్త పై ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం తాము వైసీపీలో ఉన్నామ ని ఇతర పార్టీలో లేమని యంపిపి ప్రతినిధి రమేష్ వ్యంగ్యం గా అన్నారు. తమకు మద్దత్తు ఇచ్చిన వారిని సంప్రదించ కుండా ఏక పక్షం గా మద్దత్తు పై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని రమేష్ అన్నారు. తమ మనోభావాలు దెబ్బ తినకుండా వార్తలు రాయాలని రమేష్ అన్నారు.



## బిజెపి, టిడిపి, జనసేన కూటమిలో

## నాయకులు కుట్ర రాజకీయాలు మానుకోవాలి

**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** విష్ణుకుమార్ రాజు 2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యే గా వుండి ఏమిసాదించారు. ఎన్నికల్లో ప్రచారంలో సైతం లిక్కర్ రేటు తగ్గిస్తానన్నామని ప్రచారం చేసుకుంటున్నారు.. మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు .. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసేస్తాయి బిజెపి టిడిపి జనసేన కూటమికి లేదని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. ఈ మేరకు బాలయ్య శాస్త్రి లేఔట్ వద్దనున్న విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ నిర్వహించిన మీడియా సమావేశానికి ఆయన హాజరయ్యారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఏర్పాటైన బిజెపి టిడిపి జనసేన కూటమి నాయకుల తీరుపై అయిన ఘాటుగా స్పందించారు. ముఖ్యంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణు కుమార్ రాజ్ మతిభ్రమించి కె కె రాజు పై ఆరోపణ చేయడం సరికాదన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడుతున్న విష్ణుకుమార్ రాజు 2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యే గా వుండి ఏమి సాధించారని ప్రశ్నించారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో 27 మంది లబ్ది దారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా 7 వేల 8 వందల మంది లబ్ధిదారులకు టిట్కో ఇళ్లు అందజేశమన్నారు. ఒక్క ఉత్తర నియోజకవర్గం లో 4028 కోట్లు వ్యచ్చించి పలు అభివృధి పనులు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ పాలనపై ప్రస్తుత ప్రభుత్వ పాలనపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పై విమర్శలు



మానుకోవాలని లేనిపక్షంలో అదే రీతిలో తాము కూడా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. కరోనా వెంటాడిన సమయంలో బిజెపి టిడిపి జనసేన నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. ఎన్ని విపత్కర పరిస్థితిలు ఎదురైనా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన కొనసాగించారని కొనసాగించాలని గుర్తు చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ముస్లింలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ ను బిజెపి నాయకులు రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని ఆరోపించారు. ఈస్ట్ గోదావరి నుండి ఇక్కడికి వచ్చి వ్యాపారంగా స్థిరపడిన విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర ప్రజలపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో సైతం ప్రజల ముందు ఏం మాట్లాడాలో తెలియక అధికారం చేపట్టిన అనంతరం లిక్కర్ రేట్లు తగ్గిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా దుశప్రచారాలు మాని ఆత్మ విమర్శన చేసుకోవాలని హితబోధ చేశారు.

## చెరుకుపల్లి, చీపురు వలస

## గ్రామాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**పాచిపెంట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో చెరుకుపల్లి, పెద్ద చీపురు వలస, చిన్న చీపురు వలస గ్రామాలలో సోమవారం ఎస్సై పి నారాయణ రావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాల పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు జరనీయకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు భాగంగా కేంద్ర బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ ను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బి ముసలయ్య మరియు కేంద్ర పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం

**రేగిడి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** బిసి ల సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమ ని మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ అన్నారు. సోమవారం కొండవలసలో జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ టిడిపి స్థాపించిన నుండే బిసిలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చంద్రబాబు నాయుడు కూడా మరింత ప్రాధాన్యతనిస్తూ బిసిలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి టిడిపి కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, నాయకులు గేదెల బాలమురళి, పాలూరి రామినా యుడు, గురాన రమేష్, శాసపు గోవింద నాయుడు, చల్ల భుజంగరావు, వావిలప ల్లి నాగభూషణం, వి.క్రాంతి కుమార్ నల్లి భాస్కర్, తుమ్మి సింహాచలం, బి.ధనుం జయ్, బాలి రామినాయుడు, మజ్జి దాలినాయుడు,పొదిలాపు సత్యన్నారాయణ, ధనుంజయ్, రాజాం,వంగర మండలాల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాడ వాడలా వైభవంగా నూకాలమ్మ పండుగ



**లక్కవరపుకోట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలం లో ప్రతి గ్రామం లో శ్రీ నూకాలమ్మ పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు ఎల్ కోట మండల కేంద్రం లో నూకాలమ్మకు తీర్థం అలాగే మల్లి వీడు ఇతర గ్రామాలలో సంబరాలు నిర్వహించారు మల్లివీడు లో శక్తీ వేషాలతో సంబరాన్ని ఘనంగా నిర్వహించారు ప్రతీ గ్రామంలో అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు ఈ సంబరం లో మహిళలు పెద్దలు పిల్లలు పాల్గొని సందడి చేసారు.

## ఆలయ అభివృద్ధికి సర్పంచ్ విరాళం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజుల కుమార్తె మోక్ష శ్రీ పుట్టినరోజు సందర్భంగా రెడ్డిక మరువాడలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింహద్వార నిర్మాణం కొరకు రూ. 21000 విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని కుమార్తె మోక్ష శ్రీ చేతుల మీదుగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాడి.పాపారావు, గంట.అయ్యప్ప, తిప్పాన.వసంత రెడ్డి, మరియు ఆలయ కమిటీ సభ్యులు సుగ్గు.వినోద్ రెడ్డి, సుగ్గు.క్రిష్ణారెడ్డి, దుపాన.సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గ ఆటో కార్మికుల సోదరులతో

## ఆత్మీయ సమావేశంలో కె కె రాజు



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఉత్తర నియోజకవర్గ పరిధిలో ఉన్నఆటో కార్మికుల సోదరులతో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు బాలిశాస్త్రి లేఔట్ లో గల ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చూసి ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ అధ్యక్షులు, కార్యదర్శులు, మరియు ఆటో కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత పోరుకు ఇక చెక్,

## యంయల్ఏ అభ్యర్థి గెలుపే మా ప్రథమ కర్తవ్యం



**మక్కువ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోగల మక్కువ మండలంలో గత కొన్నాళ్లుగా టీడీపీలో కొట్టిమిట్టాడుతున్న అంతర్గత పోరుకు చెక్ పడింది. సోమవారం విశాఖపట్నం జిల్లా లాసెన్స్‌బకాలనీ లోగల మాజీ ఎంపి భరత్ కేంప్ ఆఫీస్ నందు అధిష్టానం ఆదేశాలతో మాజీ మంత్రి వర్యులు సుజయ కృష్ణ రంగారావు, ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ దామచర్ల సత్య, అరకు పార్లమెం ట్ నియోజకవర్గ ఇన్చార్జి కిలారి శ్రావణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీ వులు సమక్షంలో మాజీ శాసన సభ్యులు ఆర్ పి బంజదేవ్ ఆధ్వర్యాన ఆయా సభ్యులతో జరిపిన చర్చలుతో శయోధ్య కుదిరింది. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని సాలూరు నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థికి పూర్తి స్థాయి సహకారం అందించి, గెలుపు బాట వేయాలని వారు సూచించారు. ఇదిలా ఉండగా మండల పార్టీలో ఉన్న పలు సమస్యలును కూడా పరిష్కారం చేసేందుకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి సంధ్యారాణి గారి సమక్షంలో ఆమె గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ అధ్యక్షులు పెంట తిరుపతి రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

17వ సూర్య
శ్రీకాకుళం

## సిఆర్ఎంటిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్‌లతో విద్యాశాఖ అధికారుల సమావేశం



**నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** రాబోయే విద్యా సంవత్సరం (2024 – 25 )లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసే విద్యా కానుకుల పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు నిర్వహణ పరమైన కార్యక్రమాలను చర్చించేం దుకు మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సిఆర్ఎంటిలు, పార్ట్ టైం ఉపాధ్యాయులు లతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ కార్యాలయానికి వేసవి సెలవులలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యా కానుకలు సకాలంలో అందుకునేందుకు,వాటిని భద్రపరిచేందుకు, పంపిణీకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని విద్యాశాఖ అధికారులు ఈ సమావేశంలో సూచించారు.

## పలాసలో దూసుకుపోతున్న వైసీపీ

### ఇంటింటా ఎన్నికల ప్రచారం



**మందస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజక వర్గంలో సోమవారం వైసిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అప్పలరాజు ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమనీ అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇస్తే పలాస నియోజకవర్గంలో యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి గూబ గూయ్

### వైసీపీలో చేరిన 35 కుటుంబాలు



**మందస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి డాక్టర్ సీదిరి.. పలాస మండలం గురుదాసుపురం గ్రామానికి చెందిన సుమారు 35 కుటుంబాలు ఉదయం టిడిపి కి రాజీనామా చేసి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసిపి లో చేరారు. ఈ సందర్భంగా గత 20 ఏళ్లుగా గ్రామ టిడిపి అధ్యక్షులు గా పనిచేసి నేడు వైసిపి లో చేరిన పోతనపల్లి మాధవరావు ,సోర్ర పెద్ద రామారావు,మాజీ సర్పంచ్ సోర్ర చిట్టయ్యలు మాట్లాడుతూ.. టిడిపిలో అణచివేసే ధోరణి అవలంభించడం ఏకపక్ష నిర్ణయాలు నచ్చక నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ అప్పలరాజు గారు చేస్తున్న అభివృద్ధి పనులుకు ఆకర్షితులై వైసిపి లో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గలో ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారు గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. వైసిపి లో చేరిన వారిలో పోతనపల్లి మాదవరావు సోర్ర పురుషోత్తం, సోర్ర పాపారావు, వెంకటరావు, తో పాటు మరి కొంతమంది కి అప్పలరాజు గారు ఖండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ వైసిపి అధ్యక్షులు సోర్ర కామేశ్వరరావు, జెడ్పీటీసీ మచ్చ దనరాజు, ఎంపిటిసి గోరకల షణ్ముఖ, ఏఎంసీ వైస్ చైర్మన్ జినగ లోకేశ్వరి, సోర్ర రామారావు, బొడ్డు దాసు, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. జగనన్నను మళ్ళీ గెలిపించండి

### జలుమూరు మండలం ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**జలుమూరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** జగనన్న ప్రభుత్వం లో మీ కుటుంబానికి జరిగిన మేలును.. రానున్న ఎన్నికల్లో ఓటు వేసి మద్దతు పలకాలని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం జలుమూరు మండలం, మర్రివలస, కరకవలస పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో పేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్ని అబద్ధపు హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గతంలో దొంగ హామీలు ఇచ్చి మహిళల కు ... ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పలనాయుడు, యువజన నాయకులు బగ్గు గౌతమ్, జేసీఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, దాము మన్మధరావు, వెలమల అసిరినాయుడు, బోర సింహాచలం, యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ, కోన దాము తోపాటు స్థానిక సర్పంచ్ బగ్గు లక్ష్మణరావు, రమణ, సీపాన మోహనరావు, బసవ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### - సేవలకు ప్రతిరూపం సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి
### - సభ్యులు ఉర్లం. శివతేజ

శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా, కల్లేపల్లి గ్రామానికి చెందిన లోకనాథం పద్మ, గ్రామ పరిధిలో గల మనినాగేశ్వర స్వామి ఆలయం బయట సేవకురాలుగా ఉండేవారని, ఆలయానికి వచ్చే భక్తులు చేసిన సహాయంతో జీవనం సాగిస్తూ, భయంకరమైన మెదడు కేన్సర్ బారిన పడి ఇబ్బందుల్లో ఉన్నారని సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు ఉర్లం .శివతేజ అన్నారు ఈమె ప్రస్తుతం కీమో థెరపీ చేయించుకుంటున్నారని, భర్త కొద్ది నెలల క్రితం చనిపోగా, ఒంటరి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వైద్యానికి, తిండికి ఇబ్బందిపడుతూ గ్రామస్థుల సహకారంతో సిక్కోలు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా, స్పందించిన సభ్యులు తక్షణమే దాతల సహకారంతో 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆమెకు సోమవారం అందించామని తెలిపారు.



సేవలకు ప్రతిరూపం సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితని, ఈ కుటుంబానికి అండగా నిలవాలనుకుంటే గూగుల్ పే, ఫోన్ పే లేదా నేరుగా గాని సంప్రదించవచ్చాన్నారు. –9652021439. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శివతేజ, జగదీష్, బాలకృష్ణ, చరణ్, రాజు యాదవ్ గ్రామ పెద్దలు జయనంద తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన ఎంఈఓలు

**నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించిన నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా నిర్వాహకులకు సూచించిన మండల విద్యాశాఖ అధికారులు. మూడు సార్లు వాటర్ బెల్ : ఒంటిపూట బదులు నేపథ్యంలో పెరుగుతున్న వేసవి దృష్ట్యా ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల నందు ప్రతి విద్యార్థి ఒంటిపూట బదుల టైంలో మూడుసార్లు నీరు త్రాగే విధంగా వాటర్ బెల్ కొట్టాలని విద్యార్థులు తప్పనిసరిగా నీరు త్రాగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులందరికీ విజ్ఞప్తి చేసిన విద్యాశాఖ అధికారులు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వాటర్ బెల్ అమలు తీరును పరిశీలించిన ఎంఈఓలు.



## గొండు శంకర్ విజయం తథ్యం

### 33వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బచ్చు జయమ్మ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ విజయం తథ్యమని, శ్రీకాకుళం 33 వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బచ్చు జయమ్మ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ పరిపాలనను రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని, శ్రీకాకుళం కూటమి శాసనసభ అభ్యర్థిగా గొండు శంకర్ ని, లోకసభ అభ్యర్దిగా కింజరాపు రామ్ మోహన్ నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మొదటి బహుమతిగా మన శ్రీకాకుళం నియోజకవర్గన్ని బహుమతిగా ఇద్దామని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైసిపీ నిరంకుశ పాలనకు విసిగిపోయారని, ప్రజలంతా మార్పుని కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైసిపీ చేస్తున్న మోసపూరిత కుట్రలను ఆపాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. అలాగే మేమంతా గొండు విజయానికి సైనికులుగా పనిచేస్తామని, గొండు విజయంతో మన నియోజకవర్గ సమస్యలను, తక్షణమే పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళ్లి రానున్న టీడీపీ పరిపాలనలో అందించే సంక్షేమ పథకాల గూర్చి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమలో కుప్పిలి హరీష్, బి. మల్లేసు, ఎస్. రామ లక్ష్మి, ఎస్. భారతి, జె. వీరరాజు, ఎస్. కమర, వి పద్మవతి, బి. అప్పన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులందరూ ఉన్నత స్థానంలో నిలవాలి

### - తల్లి, తండ్రులకు మనమంతా రుణపడి ఉన్నాము
### - ట్రాఫిక్ సిఐ ఎం. అవతారం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** తల్లి, తండ్రులకు మనమంతా రుణపడి ఉన్నామని, జన్మనిచ్చిన తల్లి తండ్రులకోసం మనం ఎంత చెప్పినా తక్కువేనని స్థానిక మునశాబుపేటలో గల గాయత్రి కాలేజెస్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజమెంట్ కళాశాల సహకారంతో సోమవారం జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. అవతారం అన్నారు. ఈ సందర్భంగా అవతారం మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, మీకు గాయత్రి కళాశాల దొరకటం అదృష్టమని, కొన్ని చెడు వ్యసనాలకు లోబడి చదువుని నిర్లక్ష్యం చేస్తూ తప్పుత్రోవలో వెళ్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాలలో జరిగిన రహదారి ప్రమాధాల వివరాలను చిత్రాలను ప్రాజెక్టర్ సహాయంతో విద్యార్థులందరికీ చూపిస్తూ, ప్రమాధాలకు కారణమైన వివరాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులు కళాశాలకు వచ్చేటప్పుడు, వెళ్ళేటప్పుడు జాగ్రత్తులు తీసుకొని వాహనాన్ని నడపాలని, శిరాస్త్రావనం లేకుండా వాహనాన్ని నడపకూడదని, రోడ్డు ప్రమాద బాధితుల కన్నీటి గాధలు వర్ణితా రాహిత్యమని, ప్రాణాలు కోల్పోవటం వలన మీ చదువులతో పాటు, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మీకు ఎటువంటి సమస్యలున్నా కళాశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకు చెప్పాలని, పిరికితణంతో చావటం సమస్యకు పరిస్కారం కాదని, విద్యార్థులందరూ కష్టపడి, ఇష్టపడి చదువుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాళన్నారు. జేసిఐ అధ్యక్షులు కూన అనిల్ కుమార్, ఉపాధ్యక్కులు ఉర్లం. శివతేజ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంపై సరైన అవగాహన లేకపోవటంతో తప్పటడుగులు వేస్తున్నారని, జేసిఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఐ అవతారం చెప్పిన సలహాలను, సూచనలను విద్యార్థులందరూ పాటించాలని, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ చేస్తున్న అవగాహన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ సభ్యులు మామిడి పోసక్ కుమార్, కిల్లి శేఖర్, సుప్రజ రౌతు, గాయత్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి బి. గౌరీ శంకర్, అప్పలనాయుడు, కెవి సత్యన్నారాయణ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ మార్థండ కృష్ణ, విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ పొడుగు చరణ్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

### - ముందస్తు అనుమతులు లేకుండా పని చేస్తున్న కేంద్రాన్ని విడిచి వెళ్ళరాదు
### - ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ జిలానీ సమూన్




**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టి 24 గంటల్లో దాని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆర్ఓలు, ఎఆర్ఓలు, నోడల్ అధికారులతో సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా మండల తాహసిల్దారులు, ఎన్నికల సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఎన్నికలకు సంబందించి ఆర్ఓలు, నోడల్ అధికారులు చేపడుతున్న పనులు మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా నిర్వహణ, కంప్యూటరైజేషన్, సైబర్, సింగిల్ విండో అనుమతి సెల్ నిర్వహణ, లా అండ్ ఆర్డర్, వల్నరబిలిటీ మ్యాపింగ్, సెక్యూరిటీ ప్లాన్, ఈవిఎం, వివి పాట్ నిర్వహణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, మీడియా, సోషల్ మీడి యా సెల్, ఎంసీఎం సీ, కమ్యూనికే షన్ ప్లాన్, ఎలక్టోరల్ రోల్స్, ఫిర్యాదుల పరిష్కారం, టోల్ ఫ్రీ, ఓటర్ హెల్ప్ లైన్, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ ఏర్పాట్లు, కంట్రోల్ రూమ్ తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ముందస్తు అనుమతులు లేకుండా వారు పని చేస్తున్న కేంద్రాన్ని విడిచి వెళ్ళరాదన్నారు. ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లో పరిష్కారం చూపాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, నిబంధనలు మీరిన అధికారులపై వేటు తప్పదన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబంధించి నిర్దేశించిన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాలని, ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది వారికి అప్పగించిన బాధ్యతలను అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. 48 గంటలు దాటినా కొన్ని శాఖలు రోజు వారీ ఎన్నికల నివేదికలు అందజేయడం లేదని, 13వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు పంపాలాని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ ఎం గణపతి రావు, ఆర్వోలు నూరుల్ ఖమర్, భరత్ నాయక్, సి.హెచ్ రంగయ్య, లక్ష్మణ మూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు. ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఓ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, డీపీవో వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు తదితర అధికారులు హాజరయ్యారు.

## బీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా నాయుడు గారి రాజశేఖర్



**నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ బి ఎస్ పి అభ్యర్థిగా పోటీ చేసేందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి నుండి ఆదేశాలు అందినట్లు నాయుడుగారి రాజశేఖర్ తెలియజేశారు. 2019 ఎన్నికలలో పార్లమెంటుకు పోటీ చేసినట్లు, గ్రాడ్యూట్ ఎమ్మెల్సీగా గతంలో పోటీ చేయడం జరిగిందని, 2022 భారత రాష్ట్రపతి ఎన్నికలలోనామినేషన్ వేయడం జరిగిందని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ తెలియజేశారు. తనకి ఈ ఎన్నికలలో బీఎస్పీ తరఫున పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతికి, రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నోటు కోసం ఓటు అమ్ముకోవద్దు

### తెలుగుదేశం పార్టీ నాయకులు మాటలు వినొద్దు : సురేష్ పాణిగ్రాహి



**మందస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం, జిల్లా పలాస నియోజక వర్గం మందస మండలం బుడాసింగి పంచాయతీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం లో పాల్గొన్న. సర్పంచు మరియు వైసిపి మండల ప్రతినిధి అయిన సురేష్ పాణిగ్రాయి ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారు, మళ్లీ ఇటువంటి అభివృద్ధి ప్రభుత్వం పేద ప్రజల పట్ల మక్కువ చూపే ప్రభుత్వం, అవ్వ తాతలకు సంక్షేమ ప్రభుత్వం, రావాలంటే అక్కా చెల్లెలు అన్నదమ్ములు పెద్దలు మీరందరూ కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా ఉండి మీ అందరూ తోడుగా ఉండి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకే వేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన అర్చకులు ఎన్నో అందరు చూశాం కానీ వైసీపీ ప్రభుత్వం ప్రజలు మంచి కోసమని ప్రజలు ప్రభుత్వం అని ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అందుకే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలు ప్రభుత్వం అని ప్రజల కోసం పుట్టిన పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికలకు మీరంతా సిద్ధమా..?



**శ్రీకాకుళం/మందస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** గార మండలం, కే మత్స్యలేశం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం లో పాల్గొన్న యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారు, మళ్లీ ఇటువంటి అభివృద్ధి ప్రభుత్వం పేద ప్రజల పట్ల మక్కువ చూపే ప్రభుత్వం, అవ్వ తాతలకు సంక్షేమ ప్రభుత్వం, రావాలంటే అక్కా చెల్లెలు అన్నదమ్ములు పెద్దలు మీరందరూ కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అండగా ఉండి నాన్నగారు ధర్మాన ప్రసాద్ రావు గారికి మీ అందరూ తోడుగా ఉండి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకే వేయాలని మాట్లాడిన యువ నేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇటు వైపు రావొద్దు

### పోర్టు వాహనాలను అడ్డుకున్న సంతబొమ్మాళి గ్రామస్థులు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి గ్రామస్థులు ఆదివారం రాత్రి మూలపేట పోర్టు వాహనాలను అడ్డుకున్నారు. సంతబొమ్మాళి పెద్ద కొండ నుంచి కంకరను పెద్ద ఎత్తున లారీల్లో పోర్టుకు తరలిస్తున్నారు. వాహనాలు అతివేగంతో రాకపోకలు సాగిస్తుండడంతో ప్రమాదాలు సంభ విస్తున్నాయని గ్రామస్థులు ఆరోపించారు. దుమ్ము, ధూళి కారణంగా ఇంట్లో ఉండలేకపోతున్నామని పేర్కొన్నారు. ఈ రహదారి గుండా పోర్టు వాహ నాల రాకపోకలు సాగించొద్దని డిమాండ్ చేశారు. వాహనాలను అడ్డుకోవడంతో బారులుదీరాయి. కొద్దిసేపటి తర్వాత వాహనాలను విడిచిపెట్టేశారు.

## నౌపడ పంచాయితీ కార్యదర్శికు మెమో జారీ

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నౌపడ పంచాయతీ సచివాలయం-1 పంచాయతీ కార్యదర్శి ఏం. రవి కు ఎంపీడీవో ఉమా సుందరి మెమో జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇటీవల పలు పత్రికలలో నౌపడ సచివాలయ పరిధిలో 'పారిశుధ్యం లోపం' వరుస కథనాలు రావడంతో ఎంపిడిఓ స్పందించి తక్షణమే నౌపడ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి కు ఆదేశించారు. సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. పత్రికల కథనాల మేరకు మేము జారీ చేసినట్లు తెలిపారు.

## అటిజం పిల్లలతో
# ఘనంగా ఉగాది వేడుకలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఏ.కిడ్స్ కేర్ లో అటిజం పిల్లలుతో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. అటిజం చిన్నారులుతో తల్లిదండ్రులు పర్యవేక్షణ లో ఉగాది పచ్చడి తయారుచేయించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ ధర్మకర్త, ప్రముఖ సిద్ధాంతి అయిన కర్రీ వెంకట రమణ సిద్ధాంతి హాజరయ్యి, ఉగాది విశిష్టతను తెలియజేసారు. అలాగే అటిజం చిన్నారుల్లో మార్పు తీసుకొచ్చేందుకు, వారి తల్లిదండ్రులు మేలుచేసేలా ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయడం అందులో ఇలాంటి వేడుకలు నిర్వహించడం శుభపరిణామం అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా అటిజం చిన్నారులు పట్ల మరింత ప్రేమ, శ్రద్ధ కనబర్చాలి అని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంస్థ సి.ఈ.ఓ. ఎన్. పవన్ కుమార్ మాట్లాడుతూ అటిజం చిన్నారులు ప్రవర్తన, వారిలో ఉన్న భయాలు పోగొట్టి, వారికి మానసిక ఉల్లసం కలుగజేసేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కర్రీ వెంకట రమణ సిద్ధాంతి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్రీ వెంకట రమణ సిద్ధాంతి అటిజం పిల్లలు, వారి తల్లిదండ్రులుకి వేద ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత జగన్నాథ రావు, వెంకట పద్మ, హేమ, శశికళ, ప్రతిమ, వినిలా, యమున, ప్రసన్న, వాసు, సుప్రియ, కావ్య, మోహన్, లక్ష్మీ తదితరులు పోల్గొన్నారు.

## ప్రమాదం తప్పింది గాలి లేదు
# దూలిలేదు విరిగిన చెట్టు

### - వేగంగా వెలుతున్న టాటా ఏసీ పై విరిగిపడిన తాటి చెట్టు
### - అందులో పదిమంది ప్రయాణికులు సురక్షితం ఇద్దరికీ గాయాలు



**గుర్ల, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. విజయనగరం నుంచి చీపురుపల్లి వెళ్తున్న టాటా ఏసీ ప్రమా దానికి గురైంది. అందులో సుమారు పదిమంది ప్రయాణికులు ప్రయాణిస్తు న్నా రు వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు ప్రాణాలతో బయటపడ్డారు ఒక్క నిమిషం ఆ ప్రాంతమంతా గందరగోళంగా మారిం ది. డ్రైవర్ అప్పన్నకు తోటి ప్రయాణికులకు చిన్న గాయాలు కావడంతో మిగతా వారంతో ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం మధ్యాహ్నం జరిగింది గుర్ల పోలీస్ స్టేషన్ దాటేసరికి ఒక్కసారిగా రోడ్డు కిరువైపుల ఉన్న కాలం తీరిన తాటి చెట్టు టాటా ఏసీ పై ఆకస్మాత్తుగా పడింది ఒక్కసారిగా ప్రయాణికులు అదే దారిలో వెళ్తున్న ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. డ్రైవర్ ముందు భాగం ఉన్నచోట తాటి చెట్టు పడింది వాహన భాగం నుజ్జునుజ్జ యింది డ్రైవర్ కు ముందు సీట్ల కూర్చున్న ఇంకో వ్యక్తికి చిన్నచిన్న గాయాల య్యాయి మిగతా వారంతా ఊపిరి పీల్చుకున్నారు రోడ్డుమీద వెళ్తున్న స్థానికులు ఒక్కసారిగా వాహనలు ఆపి అందులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను బయటికి లాగారు.. స్టేషన్ సమీపంలో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చెట్లను పక్కకు తొలగించి రోడ్లు క్లియర్ చేశారు వాహనం రాకపోకలను వెంటనే క్లియర్ చేశారు అదేవిధంగా ఇదే విషయం ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేస్తామని వెంటనే తొలగించే బాధ్యత తీసుకుంటామని వారు తెలిపారు.

# కాళికాదేవికి ప్రత్యేక అభిషేకాలు

**పూసపాటిరేగ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయాల్లో వేంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారికి కొత్త అమావాస్య సందర్భంగా పంచామృతాలతో కూడిన అభిషేకాలను సోమవారం నిర్వహించారు. కొత్త అమావాస్య తో పాటు సోమావతి అమావాస్యగా నాకు వసంత రాత్రుల్లో భాగంగా తొలి రోజున అమ్మవారికి వివిధ వర్ణాలతో కూడిన శుద్ధోదక స్నానాలను ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో శాస్త్రుత్కంగా నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలతో పాటు వివిధ ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి వివిధ పుష్పాలతో దేవి ఖడ్గమాల, కుంకుమార్చనలతో కూడిన అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామాలను నిర్వహించిగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు



పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం ప్రత్యేక హోమాలను కూడా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను కూడా అందజేశారు.

# డమాబుస్‌లు చెప్పేది వైసీపీ నాయకులు : కిమిడి

**చీపురుపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి డమా బుస్ లు చెబుతారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు అన్నారు. వైసీపీ నాయకులు గ్రామాల్లోకి పండగ ముందు వచ్చే పిట్టల దొర లాంటి వాళ్లని ఆయన ఎద్దేవా చేశారు. స్థానిక నటరాజ్ రెసిడెన్సీ లో టీడీపీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందే వైసీపీ నాయకులు గ్రామాల్లోకి వస్తుంటారని, గ్రామస్తులకు ఏవో పిట్ట కథలు వినిపించి మాయ చేస్తారని విమర్శించారు. అటువంటి వారి మాయలో గ్రామస్తులు ఎవరు పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. టీడీపీ నాయకులు అటువంటి వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పథకాలు ఏవీ రద్దుకావని వాటిని కూడా అమలు చేస్తామని టీడీపీ నాయకులు గ్రామాల్లో చెప్పాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గరివిడి కి సేట్ కట్టు బట్టలతో వచ్చి భారీ మాంగనీస్ పరిశ్రమ పెట్టి ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఇదే తరహాలో నెల్లిమర్ల జ్యూట్ పరిశ్రమ వలన కూడా ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఇక్కడ ప్రాంతాలన్నీ కరువు ప్రాంతాలని, దేశంలో 37 కరువు తాలూకా లు వుండగా అందులో చీపురుపల్లి ఒకటి అని చెప్పారు. చీపురుపల్లి తాలూకా ఎప్పుడు కరువు తో ఇబ్బంది ఉండేదన్నారు. సేట్ లు ఇద్దరు ఇక్కడ జ్యూట్, మాంగనీస్ పరిశ్రమలు ఏర్పాటు చెయ్యడం వలనే ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందయన్నరు. గతంలో వాణిజ్య



పన్నుల శాఖ మంత్రి గా పనిచేసినప్పుడు రాష్ట్ర బడ్జెట్ రూ.3700 కోట్లు కాగా ప్రస్తుతం రూ.2.7 లక్షల కోట్లు అని వివరించారు. గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించి ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సమిష్టిగా అందరూ కలిసి పనిచేయాలి కోరారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు, సురేష్, తాడ్డి సన్యాసి నాయుడు, దన్నాన రామచంద్రుడు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అరగంటలో కేసు నమోదు..

### : జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశం
### - ఎఫ్ఎస్‌టి బృందాల పనితీరుపై ఆగ్రహం

**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 8, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలపై అరగంటలో కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేయాలన్నారు. ఎట్టిపరిస్థితిలోనూ జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులతో కలెక్టరేట్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎస్‌టి ల పనితీరును సమీక్షించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి సుమారు 22 రోజులు గడిచిపోయినా, క్షేత్రస్థాయిలో యంత్రాంగం చురుగ్గా లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేవలం ఫిర్యాదు అందితేనే స్పందిస్తున్నారు తప్ప, తమంతట తాము పట్టుకున్న కేసులు దాదాపు లేవని అన్నారు. ఫిర్యాదు వస్తేగానీ స్పందించరా.. క్షేత్రస్థాయిలో విస్తృతంగా కోడ్ ఉల్లంఘనలు జరుగుతున్నా, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల సమావేశాల్లో త్రాగునీరు, మజ్జిగ మినహా, ఇంకా ఏది పంచినా, భోజనాలు పెట్టినా కోడ్ ఉల్లంఘన క్రిందే వస్తుందని తెలిపారు. అనధికారికంగా జరుగుతున్న కొనుగోళ్లపైనా దృష్టి సారించాలన్నారు. అలాగని ఎవరిపైన అయినా తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి దీపిక మాట్లాడుతూ,



జిల్లాలో నగదును సీజ్ చేసుకున్న సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఇతర వాహనాలతో పాటు, బస్సులను కూడా విస్తృతంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి బృందాల సభ్యులంతా తనిఖీలకు హాజరు కావాలని అన్నారు. సీజర్స్‌పై దృష్టి పెట్టాలన్నారు. అనవసరంగా ఎవరినీ వేధించవద్దని, తప్పుడు కేసులు పెట్టవద్దని ఎస్‌పి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ అరుణకుమారి, ఎంసిసి నోడల్ ఆఫీసర్ అరుణశ్రీ, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం

## 12వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

**బాడంగి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశమును ఈనెల 12వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశమునకు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరవుతారని ఈ సమావేశమునకు మండలంలో గల ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు మండలంలో గల అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన అన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో
## కాల్ సెంటర్‌ను ప్రారంభించిన కమిషనర్

**విజయనగరం టౌన్, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నగర ప్రజల సౌకర్యార్థం నగరపాలక సంస్థ కార్యాలయంలో కాల్ సెంటర్ ను ప్రారంభించిన్నట్లు కమిషనర్ ఎం.ఎం. నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా పౌరులకు అందుతున్న సేవలలో లోపాలు ఉన్నట్లయితే వెంటనే కాల్ సెంటర్ ఫోన్ నెంబర్ కు కాల్ చేసి సమస్యను తెలియపరచవచ్చని చెప్పారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాలువలలో పెరిగిపోయిన చెత్తాచెదారాలు, వీధి దీపాల సమస్య, పారిశుధ్య సమస్యలు వంటి ఇతరత్రా ఇబ్బందులు ఉన్నట్లయితే కాల్ సెంటర్ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కాల్ సెంటర్ నెంబర్. 9849906486.

## 49వ డివిజన్‌లో ఇంటింటి ఎన్నికల
## ప్రచారంలో పాల్గొన్న స్వామి



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నగరంలోని 49 వ డివిజన్ మెయిన్ రోడ్,గొల్లవీధి నుండి ప్రారంభమైన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ నేతృత్వంలో జన సందోహం నడుమ ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. పలువురు మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన్యాల కృష్ణ మాట్లాడుతూ నగరంలోని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఇది వాస్తవం అని భావిస్తేనే ప్రజలకు ఓటు వేయమని ఆయన కోరడం కోలగట్ల వాస్తవికతకు అర్థం పడుతుందన్నారు. కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, కనుగుల రాజా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజావసరాలను తీర్చారన్నారు. గతంలో గాజులరేగ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉండేదని, అయితే కోలగట్ల పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత తాగునీటి ఇక్కట్లను పరిష్కరించారని అన్నారు. నగర సుందరీకరణ ఓవైపు,అభివృద్ధి మరోవైపు చేసి చూపించారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగితే, స్థానికంగా అభివృద్ధి పాలన కోలగట్ల నేతృత్వంలో జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు కోలగట్లకు అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్ము మధు, బొడసింగి ఈసు, జామాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం

## నేటి నుంచి తోటపల్లిలో వసంత
## నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

### - ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి
### - వసంత నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు




**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** తోటపల్లి శ్రీకోదండరామ స్వామి ఆలయంలో మంగళవారం నుంచి వసంత నవరాత్రి మహోత్స వాలు ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం నుంచి ప్రారంభమైన వసంత నవరాత్రి మహోత్సవాలు ఈనెల 17వతేదీతో ముగుస్తాయని దేవస్థానం కార్యని ర్వాహణాధికారి వి వి సూర్యనారా యణ వెల్లడించారు. మంగళవారం ఉదయం శ్రీరామసుప్రభాతసేవ , ఆరాధన, మంగళ శాసనములు అదే విధంగా ఉదయం ఎనిమిది గంటల కు విగ్నేశ్వర పూజ, పుణ్యా హవాచనం, ఋత్విక్ వరుణ, రక్షాబంధ నం ,మత్స్యగ్రహణం, అంకురారో పణం, తదితర పూజా కార్యక్రమా లను నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. జపహెూ మతర్పణం పుష్పాం జలి, సమర్పణ, శ్రీరామలక్ష్మీ మంత్ర జపములు, మరియు శ్రీమద్రా మాయణ పారాయణములు, తొమ్మి దిరోజులు నిర్వహించనున్నామని తెలిపారు. అదేవిధముగా ఈనెల 17వ తేదీన శ్రీరామ నవమి సందర్భ ముగా ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారా మస్వామి వారి కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీరామనవమి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మవారికి, ఉత్సవమూర్తులకు మరియు అర్చకస్వాములకు ,దీక్ష వస్త్రములు, పూజా సామాగ్రిని బొబ్బిలికి చెందిన జయంతి మోహన వెంకటశేషాచల పతిరావు, లక్ష్మీ దంపతులు అందజేస్తు న్నారని దేవస్థానం కార్య నిర్వాహన అధికారి సూర్యనా రాయణ చెప్పారు.

# మేలు జరిగితేనే ఓటు ఇవ్వండి

### - సంక్షేమం కేరాఫ్ జగన్ పాలన
### - వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు

**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల లో సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన అణగారిన వర్గాలకు అన్ని విధాల మేలు జరిగిందని దాదాపు కుటుంబాలన్నింటికీ సంక్షేమ పథకాలు అందాయని పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలజంగి జోగారావు స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు పాలన అందించే విధంగా జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రజల గుండెల్లో నిలిచారని కితాభిచారు. సోమవారం ఉదయం మండలంలోని పులుగుమ్మి పట్టణంలోని పదో వార్డులో విస్తృత ప్రచారాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నేతలు వెంటరాగా చేపట్టారు. నియోజకవర్గంలో మీ కుటుంబాలకు మేలు జరిగితేనే మరో మారు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలకాలని తమ హయాంలో చేపట్టిన పనులు పట్ల విశ్వాసం నమ్మకంతో పిలుపునివ్వడం కనిపించింది. ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన వికేంద్రీకరణ చేపట్టి ప్రజల వద్దకే పాలన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేస్తూ ఇంటింటికి వెళ్లి కుటుంబాల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ మరోమారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని అభ్యర్థించారు. జగన్ సంక్షేమ పాలన మూలంగా పించన్లు, విద్యా దీవెన, వసతి



దీవెన, అమ్మ ఒడి, డ్వాక్రా అక్క చెల్లెమ్మల వడ్డీ రుణమాఫీ రైతు రుణమాఫీ విద్యార్థి ఎన్నో పథకాలు అమల్లోకి తీసుకువచ్చి రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో లోటుపాట్లు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని గుర్తు చేస్తూ ఓటును అభ్యర్థించారు. ఎన్నికలవేళ తెదేపా భాజపా జనసేన పార్టీలు ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అప్రమత్తంగా ఉండి ప్రజల తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా మీ జోగారావు ఎల్లవేళలా మీ మధ్య ఉంటూ మీ కష్టసుఖాలను పంచుకుంటూ ఐదేళ్లపాటు నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేశానని మరో మరో అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి కోసం మరింత కష్టపడి పనిచేసే మీ బిడ్డగా నిలుస్తానని అభ్యర్థిస్తూ ఓటును అడిగారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళాయివలసలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

### తనిఖీలు నిర్వహించిన వైద్యా ధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ

**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దళాయివలస గ్రామంలో సోమ వారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగముగా వైద్య శిబిరంను గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈవైద్యశిబిరములో వైద్యాధికారులు గ్రామం నుంచి హాజరైన పలువురి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్న అనంతరం అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అదే విధంగా గర్భిణీలకు హిమోగ్లోబిన్, బి.పి, షుగర్, టెస్టులు చేసి రక్తం తక్కువగా ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్ ఇస్తూ ఆహారంలో తగుజాగ్రతలు తీసుకోవాలని, హిమోగ్లోబిన్ పెరిగినంత వరకు పర్యవేక్షణ చెయ్యాలని వైద్యా ధికారి డాక్టర్ సాగర్ వర్మ సూచించారు. దీర్ఘకాలిక రోగాలు, బాలింతలు, చిన్న పిల్లలకు అవసరమైన వైద్యపరీక్షలు, నిర్వహించ డంతోపాటు మందులను అంద జేశారు. ఈకార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ స్నిగ్ధ, సూపర్వై జర్



బిడ్డిక చిన్నమ్మి, రవణమ్మ, చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, శివ, ఆశాకార్యకర్తలు, తదితరు లు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పంచాంగ శ్రవణం

### రామాలయాల వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఉగాది పండుగ ముందు కొత్త అమావాస్య సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల లోని రామాలయాలు వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల్లోని రామాలయాలు వద్ద జరిగే పంచాంగ శ్రవణం కార్య క్రమంలో భాగంగా ముందుగా గ్రామ పురోహితులు విగ్నేశ్వరపూజ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహిం చారు. పంచాంగ శ్రవణం కార్యక్రమం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పురోహితులు ఉగాది నుంచి వచ్చే కొత్త సంవత్సరానికి సంబంధించి రాశిఫలాలను చదివి వినిపించారు.

## గిజబ శివాలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామం లోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విగ్నేశ్వరపూజ , అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించా రు. ఈసందర్భంగా గిజబ గ్రామంతో పాటు నందివా నివలస, సింగనాపురం ,తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు పులిహార ప్రసాదంను కమిటీ సభ్యులు అందజేశారు. ఈకార్య క్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మండల భాగ్య లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు, మాజీ సర్పంచులు మరడాన కృష్ణంనాయుడు, మరడాన సీతంనాయుడు, మరడాన గౌరీశంకర్రావు, తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య

విశాఖపట్నం, మంగళవారం 9 ఏప్రిల్ 2024

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కే.కే రాజు



**మద్రిపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** కొత్త అమావాస్య సందర్భంగా జీవీఎంసీ 53 వ వార్డు పరిధి ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద ఉన్న నూకాంబిక అమ్మవారిని సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు దర్శించుకుకొని, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ బాజ్జి, సోషల్ మీడియా కో కన్వీనర్ సదరం జ్ఞానేష్, సీనియర్ నాయకులు హనుమంతు, జోష్ణ, చిన్న, ఆలయ ధర్మకర్త దివంగత బడబందుల రమణ కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ భక్తులకు బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ



**భీమునిపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ జాతర సందర్భంగా విచ్చేసిన భక్తులకు 1972-1977 సంవత్సరంలో సెంటెన్స్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు భక్తులకు బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఉన్నత చదువులు చదువుకొని విదేశాల్లో పనిచేసిన, పదవి విరమణ పొందిన తర్వాత వచ్చి భీమిలి గ్రామ దేవత జాతరలో సేవలు అందించారు. ఈ కార్యక్రమం లో బలబద్రని చెన్నయ్య శెట్టి, అత్తిలి సత్యనారాయణ, ఎర్రబాల తాతారావు, ఉల్లి నర్సింగ రావు, గుప్తా, గంధ నాగరాజు, పలివెల రాము, మంగయ్య శెట్టి, రవీంద్ర రాజు, మాణిక్య చారి, ఎమ్. పార్వతీశం, కటకం బుల్లిబాబు, మూర్తి, బద్రి, ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## డైట్ విద్యార్థులచే వేసవిలో ఉచిత మజ్జిగ పంపిణీ




**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి డైట్ కళాశాల విద్యార్థులచే సోమవరం అనకాపల్లి నూకలమ్మ తల్లి దేవాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నొరభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎండలో మండుతున్న సూర్యుడు నుండి ఉపాసమనం కోసం మజ్జిగ పంపిణీ మాత్రమే కాదు అనకాపల్లి చుట్టుపక్కల ఉచిత కూలింగ్ వాటర్ పంపిణీ కూడా ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థులు, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ బి.సుధీర్ కుమార్ పాల్గొని భక్తులకు మజ్జిగను పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఘనంగా శ్రీ నూకంబిక అమ్మవారి జాతర



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారుల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ ఆవరణలో సోమవారం శ్రీ నూకాంబిక అమ్మవారి భారీ అంబలం పూజలు నిర్వహించారు. ఈ పూజలో ప్రముఖ బిల్డర్ కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలదారులు పాల్గొన్నారు.

## కశింకోటలో నూకాంబికను దర్శించిన దాడి రత్నాకర్



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని కశింకోట మండలం నూతనగుంటపాలెంలో కొలువైయున్న శ్రీ నూకాంబిక అమ్మవారిని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ సోమవారం దర్శించుకున్నారు. కొత్త అమావాస్యను పురస్కరించుకొని నూకాంబిక జాతర పండగ సందర్భంగా విచ్చేసిన దాడి రత్నాకర్ కి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటోస్ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య సంచలనం

**విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇటీవల జరిగిన ఐఎన్టీఎస్ఓ (ఇండియన్ నేషనల్ టేలెంట్ సర్చ్ ఒలంపియాడ్) 2023 పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు రికార్డ్ స్థాయిలో అత్యధిక ర్యాంకులను సాధించి చరిత్ర సృష్టించారని మీడియా ప్రతినిధి తెలిపారు. అలాగే ఉత్తరాంధ్రా జోన్ నుండి అత్యధికంగా 22 మంది విద్యార్థులు గ్రాండ్ ప్రైజు (లాప్టాప్) సాధించడంతో పాటు 30 మంది ట్యాబ్లను సాధించారన్నారు . అదే విధంగా 234 మంది విద్యార్థులు టాప్ 5 ర్యాంకులను, 2133 మంది విద్యార్థులు మెడల్సు సాధించారని, ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీచైతన్యయే నెం.1 అని మరోమారు నిరూపించిందని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్. - ఎమ్.వి. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్, అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఈ ఇంటోస్ ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, వైజాగ్ జోన్ రాష్ట్రంలోనే నెం.1 స్థానాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ రామ్నగర్ బ్రాంచ్లో



INTSO ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య స్కూల్స్ ప్రతినిధులు

ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎ.జి.ఎం ఎమ్.వి.సురేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సభలో రీజనల్ ఇన్చార్జ్ అహ్మద్ ఆలీ, జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ రాజేష్ లెంక, ప్రిన్సిపాల్స్, అకడమిక్ డీన్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## లాసన్స్ బే కాలనీలో జోరుగా ఎం వి వి విస్తృత ఎన్నికల ప్రచారం

**విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** తూర్పు నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ మేరకు సోమవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 20వ వార్డు లాసెన్స్ బే కాలనీ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ నుండి నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎంవివి మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలంటే మరలా ఏపీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికి వార్డ్ లో కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రచారానికి గాను ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని, మహిళలు హారతులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మువ్వల సురేష్,వై కుమార్ రెడ్డి, మజ్జి వెంకటరమణ, రవి కిరణ్



రెడ్డి,ప్రేమ్ కుమార్,నైదాన పోలరావు, సుబ్బారావు, పైడి శ్రీను,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మహిళలు పార్టీ శ్రేణులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు

## అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### పాడేరు, అరకు నియోజకవర్గ ముఖ్య నాయకులు

### - ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యులు రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

**పాడేరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పాడేరులో జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి.ఫాల్గుణ అరుకు నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజ రాణి, అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్యలింగం, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మత్స్యరాస వెంకట లక్ష్మీ, పాడేరు,అరకు నియోజకవర్గాలు పరిశీలకులు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, పీలా వెంకట లక్ష్మీ, శోభా హైమావతి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని మన గిరిజన గ్రామాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మారుమూల గ్రామాలు ఇప్పుడు చూస్తుంటే రహదారి సౌకర్యాలు, ఆరోగ్య సమస్యలు,త్రాగునీటి సమస్యలు తీర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వర్యులు, సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి గడపకు మేలు చేసి గిరిజన ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారని,మళ్లీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ పార్లిమెంట్ ఎమ్మెల్యే



అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరెన్నో మన ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో రెండు నియోజకవర్గాల ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు,ఏ ఎం సి చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు , ఎంపీటీసీలు,సర్పంచులు, జె సి ఎస్ మండల కన్వీనర్లు,సోషల్ మీడియా కన్వీనర్లు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు డైరెక్టర్లు, గృహసారథులు, సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోన్లో, వైసిపి ఎన్నికల ప్రచారం

**ఆనందపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లో బోని గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు బలపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాలుగున్నరలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ మరల వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని కరపత్ర పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం , వైస్ ఎమ్.పి.పి పాండ్రంకి శ్రీను, ఎంపీటీసీ బోని అప్పలనాయుడు గ్రామసర్పంచ్ శ్రీమతి బోని అప్పలకొండ, గ్రామ వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు బోని సన్యాసి నాయుడు , మద్దిల తాతి నాయుడు , బోని ముకుంద, బోని పార్టీ ప్రెసిడెంట్ కనకల శ్రీను, కనకల సీతారాం, కనకల నరసింగ రావు మరియు సచివాలయం కన్వీనర్, డొకర అప్పలసూరి, బుగత సూరి, మహంతి శివాజీ, దాము, అప్పలరాజు, కర్రి



నాయుడు బాబు తదితర నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో దివ్యాంగులకు మంచి రోజులు రానున్నాయి

### - అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ను 6 వేలు చేస్తాం

### - ఉమ్మడి అభ్యర్థి కొణతాల

**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి వికలాంగులకు రాబోయే త్వరలో మంచి రోజులు రానున్నాయని మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన బిజెపి టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. రింగ్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం జరుగుతుందని చంద్రబాబు ఇచ్చిన హామీ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపింది అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న వికలాంగులకు చంద్రబాబు నిర్ణయం ఆనందా న్ని కలిగించిందన్నారు. దివ్యాంగులు భయపడాల్సిన పని లేదని వారికి అండగా నిలవడం జరుగుతుందన్నారు . ముందుగా పిలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పుడు వికలాంగులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు



అందజేయడం జరిగిందన్నారు. వారికి ఆపరేషన్లకు నిధులు కేటాయించామన్నారు.. చంద్రబాబు అరెస్ట్ చేసినప్పుడు వికలాంగుల పడ్డ వేదన అంతా ఇంతాకాదన్నారు. జిల్లా బిజెపి అధ్య క్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగులను దేవుడు పుత్రులుగా భావించి దివ్యాంగులుగా నామకరణం చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. ముం దుగా వికలాంగులు చంద్రబాబు హామీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలతో చంద్రబాబు చిత్రపటానికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సం ఘం అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నాదముని ఫణీంద్ర, తెలుగుదేశం నాయకులు మల్ల సురేంద్ర, షేక్ బాబర్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను వైసిపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి

### బొత్స సత్యనారాయణకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వైసీ పీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి భరోసా కల్పించాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు నగరంలోని బీచ్ రోడ్ లో గల వైసిపి లోక్ సభ అభ్యర్థి ఎన్నికల కార్యాలయంలో సోమవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ఆయనతో చర్చించారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్ లో ఉందని నాలుగు నెలల కిందట జీవో నెం.535ను విడుదల చేసి కూడా ప్రక్రియను పూర్తి చేయలేదని వారి దృష్టికి తెచ్చారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే జర్నలిస్టులకు నెలకు రూ.10వేలు చొప్పున పెన్షన్లు , కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు జీవో ప్రకారం రూ.5లక్షల పరిహారం, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపర్ కమిటీలు, మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డులు ఉచితంగా జారీ, ప్రమాద బీమా సౌకర్యం సమస్యల పరిష్కారానికి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి భరోసా ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఇస్తామని, కరోనాతో చనిపోయిన వారికి పరిహారం, జర్నలిస్టులపై దాడులు



నివారణకు కమిటీలుఏర్పాటు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మేనిఫెస్టో చిన్నది కాబట్టి దాంట్లో జర్నలిస్టుల సమస్యలను చేర్చలేమని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ ఎంఏ) అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఎం. కీర్తనరావు, డబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొండా రమేష్, ఏపీజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు ఎం. శ్రీనివాసరావుఎల్ఎన్ ఏ ప్రతినిధులు పట్టేపు నాగేశ్వరరావు, భగవాన్, సురేష్ తదితరులు ఉన్నారు.

## భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ దర్శనాలకు పోతెత్తిన భక్తులు



**భీమునిపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ దర్శనాలకు సోమవారం భక్తులు పోతిత్తారు. అనుపు ఉత్సవంలో విశేషంగా భక్తులు తరలివచ్చారు. గుడి చుట్టు ప్రక్కల భక్తులతో కిటకిటలాడింది. పోలీసులు భారీగా మోహరించి గుడి దగ్గర ట్రాఫిక్ నియంత్రణ చేశారు. బస్సులను ట్రాఫిక్ మళ్లించారు. వాహనములను టౌన్ లోకి అనుమతించలేదు. విచ్చేసిన భక్తులకు అనేక స్వచ్ఛంద సంస్థలు సేవలందించారు. భీమిలి ప్రతి ఇల్లు అతిథులతో కలకల్లాడింది. ఆలయ ఈవో మురళీ మోహన్, స్పెషలాఫీసర్ కీర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు ఏర్పాటు చేశారు.

## నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో పాల్గొన్న ఆడారి ఆనంద్ కుమార్



**మద్రిపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** జివియంసి 40 వ వార్డు వైసీపీ అధ్యక్షులు గుండుకు నాగేశ్వరరావు, 63 వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైఎస్ఆర్సిపి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో ముత్తంశెట్టి ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** వైసీపీ అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తా యని భీమిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. జీవీఎంసీ ఒకటో వార్డు బాలాజీ నగర్ లో అవంతి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తాను ఈ ఐదేళ్లలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలే తనను భీమిలి ఎమ్మెల్యేగా మళ్ళీ గెలిపిస్తాయన్నారు. టీడీపీ హయాంలో సంక్షేమ పథకాల పేరిట రాష్ట్ర ప్రజల్ని అప్పటి నేతలు మోసం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు వా లంటరీ వ్యవస్థ ద్వారా పథకాలన్నీ నేరుగా ప్రజలకే అందించడం జరిగిందని గుర్తు చేశారు. లంచాల్లేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, ఒకటి ఎంపీ బొత్స ఝాన్సీ, మరొకటి తనకు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంట మోగింది విజయం మనదే



**ఆనందపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** 10న అన్నవరం గ్రామం నుంచి ప్రచారం, 18న భారీ ర్యాలీతో నామినేషన్ జనసేన సమన్వయంతో రాష్ట్రం మొత్తానికి గుర్తుండిపోయేలా భీమిలి మెజారిటీ సాధిస్తాం నిషేధం హామీ నెరవేర్చని సీఎంను ఎన్నికల ప్రచారంలో నిలదియ్యండి మండలం లోపెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్ సోమవారం జరిగిన ఎన్డీఏ సమన్వయ సమావేశంలో భీమిలి టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కామెంట్స్‌బి 10 వ తేదీ (బుధవారం) అన్నవరం గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తా 18 న నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ర్యాలీగా తరలి వచ్చే టిడిపి - జనసేన - బీజేపీ శ్రేణులతో నామినేషన్ దాఖలు చేస్తా. రాష్ట్రం మొత్తం గుర్తుంచుకునేలా భీమిలిలో టిడిపి మెజారిటీ సాధించాలి జన సైనికులను టిడిపి కార్యకర్తలు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తే మనం అనుకున్న భారీ మెజారిటీ లక్ష్యాన్ని సాధించుకుంటాం మోడీ నాయకత్వం చంద్రబాబు విజన్ ,పవన్ కల్యాణ్ చరిష్మా ,రాష్ట్రంలో అత్యధిక సీట్లతో ఎన్డీఏను అధికారంలోకి తీసుకువస్తుంది ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటిరోజు నుంచే విధ్వంసం.

## నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారికి సోమవారం కొత్త అమావాస్య సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కాఫీ ప్రోత్సాహకా బకాయి సొమ్ము రూ:60కోట్లు

## మింగేసిన వైసీపీ పార్టీని ఓడించాలి

### కితలంంగి పంచాయతీ గ్రామాల్లో సిపిఎం ప్రచారం



**దుంబ్రిగుడ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** కాఫీ రైతులకు అందవలసిన ప్రోత్సాహకా నిధులు గిరిజన కాఫీ రైతులకు ఇవ్వకుండా మోసం చేసిన వైసీపీ పార్టీని2024సార్వత్రిక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి, కాఫీ బకాయి సొమ్ము ఇవ్వాలని పోరాడిన సిపిఎం పార్టీని గెలిపించి చట్టసభల్లో పంపాలని సిపిఎం మండల నాయకుడు, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి అభివృద్ధి కార్యక్రమాలు తుంగలో తొక్కిన వైసీపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.పివిటిజి గిరిజనులకు అంత్యోదయ కార్డులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, అలాగే ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గిరిజన ప్రాంతాల్లో కేటాయించకుండా మోసం చేసిందని చెప్పారు.జిఓనెంబర్ 3ను రద్దు చేసిన రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కనీసం రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేయాలేదనీ, దాని పర్యావశనమే గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగం, ఉపాధీ అవకాశాలు లేకుండా పోయిందని చెప్పారు.గిరిజన చట్టాలు, హక్కులు సాధించుకోవాలన్న, గిరిజన ప్రాంతం సమగ్రాభివృద్ధి జరగాలన్న, స్పెషల్ డిఎస్సీ భర్తి కావాలన్న,కాఫీ బకాయి సొమ్ము, పివిటిజి లకు అంత్యోదయ కార్డులు, ట్రైకార్ రుణాలు, పేదలకు ఇళ్ళు మంజూరు కావాలన్న ఎంపీ అభ్యర్థి పి.అప్పలనర్శకి, ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి చట్టసభల్లో పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు టి సూర్య నారాయణ, పాంగి. సత్యనారాయణ, కితలంగి పంచాయతీ నాయకులు మహేష్,దేవగున్,నూకరాజు, మోహన్ రావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పక్షపాతి జగన్

### - ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా
### - కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



**మద్రిపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ముస్లింల సంక్షేమానికి, వారి రక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా అన్నారు . రైల్వే న్యూ కాలనీలోని సింకా గ్రాండ్ హోటల్ లో మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు ఐ.హెచ్ ఫారుకి ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని ఏడు నియోజకవర్గాల మసీదుల ఇమాములతో నిర్వహించిన ఈ సమావేశానికి ఖాదర్ బాషా, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ముస్లింల సంక్షేమాన్ని తన పదవీకాలంలో పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. ముస్లింలకు వ్యతిరేకంగా సీ.ఏ ఏ, ఎన్ ఆర్ సి బిల్లులు తీసుకొచ్చిన బిజెపి కి మద్దతు తెలిపి ముస్లింలకు ద్రోహం చేశారని విమర్శించారు. గత ఎన్నికల్లో బిజెపిని వ్యతిరేకించి, మరల అదే బిజెపితో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పొత్తులు కుదుర్చుకున్నారని మండిపడ్డారు. తన హయాంలో ముస్లింల అభివృద్ధిని విస్మరించారని, మరలా ఇప్పుడు ముస్లింలను ఉద్ధరిస్తానంటూ ముస్లింల ఓట్ల కొరకూ అర్థిస్తున్నారని ఎద్దేవ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు పదవులు ఇవ్వడంతో పాటు వారి సంక్షేమానికి గతంలో ఏ ముఖ్యమంత్రి ఖర్చు చేయని విధంగా నిధులను ముస్లిముల సంక్షేమం కోసం ఖర్చు చేశారని తెలిపారు. అదేవిధంగా ముస్లింలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముస్లింలకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు అనేక కార్పొరేషన్ పదవులను ఇచ్చి జగన్ గౌరవించారని తెలిపారు. ముస్లింలంతా సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్.అర్.సి, సి.ఏ.ఏ బిల్లులకు జగన్మోహన్ రెడ్డి పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం కూడా జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన చీకటి చట్టాలైన సి ఏ ఏ ఎన్ ఆర్ సి లను వ్యతిరేకిస్తే టిడిపి అధినేత చంద్రబాబు ముస్లింలకు వ్యతిరేకమైన చట్టాలను సమర్థించారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోసమే మరల బీజేపీతో అంట కాగుతున్నారని మండిపడ్డారు. ముస్లింలకు విద్యా, ఉపాధితో పాటు వారి సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని కితాబిచ్చారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ లు ఇచ్చి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు మేలు చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లోనే సీఎం జగన్ నడుస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలంతా వైసీపీకి అండగా నిలవాలని కోరారు. గాజువాక ఎన్నికల పరిశీలకులు ఐ.హెచ్ ఫారుకి మాట్లాడుతూ ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని వారు అభివృద్ధి బాట పట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 53 వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, విశాఖ జిల్లా అడిషనల్ ఖాజీ హామీదుల్లా ఖాన్ , తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఇమామ్ లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

### నూకాంబిక అమ్మవారిని

## దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి బూడి



**దేవరాపల్లి/కె. కోటపాడు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని సోమవారం పలు గ్రామాలలో జరిగిన నూకంబిక జాతర మహోత్సవాలలో వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. మామిడిపల్లిలో భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట జెడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు ఉన్నారు. పండగ సందర్భంగా జిల్లా స్థాయి మహిళ కోలాట పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోలాటం నృత్యం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ కె. కోటపాడు మండలంలోని దాలివలస గ్రామంలో నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం సందర్భంగా మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లే అనురాధ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమరాధనలో పాల్గొన్నారు. అనంతరం కోలాట నృత్యం వేసే బృందాలతో కలసి కోలాట నాట్యం అందరిని అలరించారు.

## శ్రీమన్నార్ ఆలయంలో నేడు ఉగాది వేడుకలు

**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ క్రోధి నామ ఉగాది వేడుకలను నగరంలోని శ్రీమన్నార్ రాజగోపాల స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఈ వేడుకలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. నాదస్వర వాదనంతో మొదలయ్యే యీ వేడుకల్లో అన్నమాచార్య కీర్తనలు, వేదపఠనం, పంచాంగ శ్రవణం, అర్చకులకు సన్మాన కార్యక్రమం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

### నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా

### కె. కోటపాడులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**దేవరాపల్లి/కె. కోటపాడు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో కొత్త అమావాస్యను పురస్కరించుకొని నూకంబికా అమ్మవారి జాతర సందర్భంగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మేడిచర్ల సర్పంచ్ పూడి నారాయణమూర్తి, ఏ.కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు,కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, స్థానిక పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంజరపు బ్రహ్మాజీ, పైలా గోపి, నియోజకవర్గం ఎస్ సి సెల్ సెక్రటరీ భూపతి అప్పలరాజు, రెడ్డి అప్పారావు, సాతిపల్లి వాసు, పట్నాల రామచంద్రరావు, అప్పారావు,రెడ్డి గోవిందా సహదేవుడు అమ్మన్న, గజ్జి తాత, జి శ్రీను, శివ రాజు రామ్ నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు కింతలి శ్రీనివాసరావు, సూరిశెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఒక విజన్

### - అధికారంలోకి రాగానే యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలండర్ విడుదల చేస్తాం
### - మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఒక విజన్ అని అధికారం లో రాగానే యువతకు మేగా డి ఎస్ సి,జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అయన మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడమే తెలుసునాని . అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉంటుందని, సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరు. సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని . స్కూల్కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను అందిస్తామని, పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్లో పెంచిన పింఛన్లను అందజేస్తామని . పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ శవ రాజకీయాలు చేసిందని గుర్తు చేశారు. అమరావతి విషయంలో 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారని. అమరావతి అభివృద్ధికి సమిష్టిగా 35,000 ఎకరాల భూమిని ఇచ్చారని . అమరావతి అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరిగి ఉంటే, ప్రభుత్వం 10,000 ఎకరాల భూమిని సేకరించి, రాష్ట్రానికి గణనీయమైన ఆదాయాన్ని పొంది ఉండేదని . జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడని. మైనార్టీలపై వైఎస్సార్సీపీ చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్ కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయాయని గురజాలలో మైనర్ ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై సరైన చర్యలు తీసుకోలేదని,నిందితుడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావుకు చెందిన వారని, అతనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని. జగన్ రెడ్డి రాష్ట్రంలోకి గంజాయి, జె బ్రాండ్ మద్యం, డ్రగ్స్ తీసుకొచ్చారని, ప్రతి కిరాణా షాపులో గంజాయి దొరుకుతుందని. వైఎస్ఆర్సిపి నాయకులు అమ్ముతున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తామని. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్ను నిషేధిస్తామని. అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధిస్తామని,జగన్ మోహన్ రెడ్డి చీప్ లిక్కర్ వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోయి ఆసుపత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### వివరాలు తెలియజేసిన ఎస్సై అమ్మనరావు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సోమ వారం లభ్యమయిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మన రావు తెలిపారు. ఈమేరకు మృతుని వయస్సు 50 సంవ త్సరముల నుండి 55 సంవత్సర ముల మధ్య వయస్సు ఉంటుందని పేర్కొన్నారు. గుర్తు తెలియని మృతునికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన యెడల 91 21109469, లేదా 950568 1057 ,మొబైల్ నెంబర్లకు సమాచా రమును తెలియజేయాలని ఎస్ ఐ అమ్మనరావు కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామన్నారు.

## జయతి రామాలయాల వద్ద పంచాంగ శ్రవణం



**మెంటాడ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** కొత్త అమావాస్య సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామ పెద్దలు మరియు వేదుల భువనేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాలలోని రామాలయాలు వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల్లోని రామాలయాలు వద్ద జరిగే పంచాంగ శ్రవణం కార్య క్రమంలో భాగంగా ముందుగా ఆలయంలో పురోహితులు వేదుల భువనేశ్వర శర్మ విగ్నేశ్వరపూజ చేసి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పురోహితులు ఉగాది నుంచి వచ్చే కొత్త సంవత్సరానికి సంబంధించి రాశిఫలాలను చదివి వినిపించారు.

### ఒక్కడే వీరుడు అల్లూరి చిత్ర నిర్మాత

## సత్యనారాయణరాజుకి ఉగాది పురస్కారం




**పద్మనాభం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు బయోపిక్ నిర్మాత రాజాసాగి సత్యనారాయణరాజుకు ఉత్తమ ఉగాది పురస్కారం లభించింది. పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిదిలో ఉన్న కుర్రపల్లి గ్రామానికి చెందిన రెండు సంవత్సరాల క్రితం ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద బయోపిక్ ను అల్లూరి జీవితంలో జరిగిన జీవిత సత్యాలను వాస్తవానికి దగ్గరగా తీయడంతో ఏ.పి.ఫిలిచాంబర్స్ అధ్యక్షుడు సెన్సేషనల్ డైరెక్టర్ ఏ.ఎం.రత్నం విజయవాడలో ఈ ఉగాది పురస్కారాన్ని సత్యనారాయణరాజుకి అందజేసారు. ఈ అవార్డు తనకు మిక్కిలి సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.

# చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం విజయనగరం పట్టణం 32వ డివిజన్ లో తోటపాలెం వైఎస్సార్ కోలనీ, గాయత్రీ కాలేజ్ ఏరియా, షిరిడి కోలనీ, సాయి నగర్, బొత్స పేట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంను విజయనగరం శాసనసభ తెలుగుదేశం–జనసేన – బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు,.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని, అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, శాంతిభద్రతలు బాగుండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అందుచేత సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎం.పి. గా గెలిపించాలని, తద్వారా నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ ఇంటింటి కి వెళ్లి ప్రజలను కలుస్తున్నపుడు వస్తున్న ఆదరణ మా పార్టీ శ్రేణుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నాయని, అదేవిధంగా ఈ వైకాపా అసమర్థ పాలనపట్ల ప్రజలు ఎంత విరక్తి చెంది ఉన్నారో అర్థమవుతుందని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు గత అయిదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని 30 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్లారని అన్నారు. అభివృద్ధి అనేది మచ్చుకైనా లేదని, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని, ఉపాధి అవకాశాలు లేక వారు నిరుత్సాహానికి గురై డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. దీనికితోడు అన్ని రకాల వస్తువులు ధరలు ఆకాశాన్నంటాయని, పన్నులు బాదుడుతో ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఈ వైకాపా ప్రభుత్వానికి పరిపాలన చేతకాక షో చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని, ప్రజలను ఎంతోకాలం మోసం చేయలేరని, ఇటువంటి అబద్ధపు ప్రభుత్వానికి ప్రజలు వారి ఓటు తో బుద్ధి చెబుతారని అన్నారు. తెదేపా హయాంలో ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం పనులు 70 శాతం పైగా పూర్తి చేస్తే ఈ సైకో ప్రభుత్వం ఒక్క శాతం పనిని కూడా చేయలేకపోయిందని విమర్శించారు. ఇటువంటి అరాచక పాలనకు బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని కాపాడటానికే మూడు పార్టీలు కలిశాయని, ప్రజలు ఎన్. డి.ఏ కూటమి కి మద్దతు తెలుపుతున్నారని, శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్ జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రాజేష్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బైపాస్ రోడ్డులోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో సీఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వచ్చే పుట్టిన రోజు కల్లా సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ ప్రజలందరూ ఆశీస్సులతో గెలిచి కేంద్రంలో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. తద్వారా అనకాపల్లి పార్లమెంటులో అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి జరగాలని, అనకాపల్లి నియోజకవర్గంలో సీఎం రమేష్ గెలుపులో మేమందరమే కీలకంగా పని చేస్తామని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రిత్విక్, 82 వ డివిజన్ ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్, జిల్లా టిఎన్టి యుసి ఉపాధ్యక్షులు పిట్ల రాజు, ఎల్లపు శ్రీనివాసరావు, దాడి బుజ్జి, అనకాపల్లి నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు ఆకుల నానాజీ, అనకాపల్లి పార్లమెంట్ గవర కార్యదర్శి దొడ్డి రాము, మద్ది దొర, కర్రి మహాలక్ష్మి నాయుడు, జొన్నాడ సురేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాను చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నంలో ఘనంగా

## నూకాలమ్మ జాతర మహోత్సవం



**నర్సీపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక నూకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతర మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని చీర,రవికలు, పసుపు కుంకుమలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ క్యూలైన్లు, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో మంచినీరు ఏర్పాటు చేశారు. స్థానిక వాసవి కళ్యాణ మండపం సంఘం అధ్యక్షులు జే వి బంగార్రాజు, కార్యదర్శి వెలగా నారాయణ రావు ఆధ్వర్యంలో గుడి వద్ద భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎస్ గంగారావు మాట్లాడుతూ, ఈనెల రెండవ తేదీ మంగళవారం మొదటి జాగారంతో ప్రారంభమై, నాలుగవ తేదీన రెండవ జాగారం, ఏడవ తేదీన పెద్ద జాగారం, 8న అమ్మవారి పండుగ నిర్వహించామన్నారు. సోమవారం సాయంత్రం అమ్మవారి ఘటాలతో పట్టణ వీధులలో భారీ ఎత్తున ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

### నియోజకవర్గంలోని నూకంబిక అమ్మవార్లని

## దర్శించుకున్న మలసాల భరత్



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** కొత్త అమావాస్య శ్రీ క్రోదీ నామ సంవత్సర శ్రీశ్రీశ్రీ నూకంబిక అమ్మవారి పండుగ, జాతర మహోత్సవం సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలోని నూకంబిక ఆలయాల్లోని అమ్మవార్లని సోమవారం అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కసింకోట మండలంలో ఏ.ఎస్ పేట, ఎన్. జి పాలెం, నర్సింగబిల్లి, ఉగ్గినపాలెం, కసింకోట గ్రామాలలోని ఆలయాలు అలాగే అనకాపల్లి మండలం లోని తుమ్మపాల, కోడూరు, కోడూరు ఎస్సీ కాలనీలో గల నూకంబిక అమ్మవార్లను ఆయన దర్శించుకున్నారు. ఈయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### గడప - గడపకు ప్రతి ఒక్కరూ

# సంసిద్ధం కావాలి

### ఎంపిపి సూరిబాబు



**అనకాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని బవులవాడ గ్రామంలో గల దర్జీనగర్ కాలనీలో వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులతో సమావేశం సోమవారం నిర్వహించారు. గడప – గడపకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం అవ్వాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రతి ఒక్కరికీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ ఎంపీగా బూడి ముత్యాల నాయుడుని, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ ప్రజల దగ్గరికి వెళ్లి ఇప్పటివరకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మజ్జి వెంకట అప్పారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాడి కుమార్, బొద్దపు ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖండ్యాం లో ఎన్నికల నిబంధనల పై అవగాహన

**రేగిడి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలం ఖండ్యాం గ్రామంలో ఎన్నికల నిబంధనల పై ఎస్ ఐ శ్రీనివాసరావు ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్నికలు 5సంవత్సరాలకు ఒకసారి వస్తాయి కాని గ్రామాలలో అందరూ నిత్యం కలిసి ఉంటారని అందుకే ఎటువంటి గొడవలు పెట్టుకోకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎవరైనా గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

## - జగనన్నకు అండగా, దాసన్న గెలుపుకు ప్రచారంలో పాల్గొంటాం
## - స్పష్టం చేసిన వాలంటీర్లు



**నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** వాలంటీర్లుగా తమపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా జగనన్నకు అండగా ఉండేందుకు దాసన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాం అందుకే రాజీనామాలు చేస్తూన్నాం అంటూ నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని నాలుగవ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు 31 మంది మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను గ్రామ పంచాయతీ ఈ.ఓ కు స్థానిక సచివాలయం వద్దఅందజేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొని దాసన్నకు అండగా నేటి నుండి తమ వంతు కార్యకలాపాలు సాగిస్తామని, ఎన్నికల నియమావళికి అనుగుణంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తమ ఇష్టపూర్వకంగా రాజీనామాలు చేసి జగనన్నకు తోడుగా నిలబడి ప్రచారంలో పాల్గొంటామని రాజీనామా చేసిన వాలంటీర్లు స్పష్టం చేశారు.

# బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** చిన్నపిల్ల లను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మేరకు మరియు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జులై అహ్మద్ మౌలానా సూచన మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసి నాయుడు ఆపరేషన్ స్వేచ్ఛ 2024 ఫేస్ రెండు కార్యక్రమము ఏప్రిల్ 5 నుంచి 11 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడిలోకి పంపే విధానంలో ఎచ్చెర్ల లోను పొందూరులోనూ దుకాణాలలో బాల కార్మికుల గుర్తింపు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి రమణ స్థానిక లేబర్ ఆఫీసర్లు చైల్డ్ లైన్ ఎన్ జి ఓ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జడ్జిగారు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం కావున దుకాణదారులు ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి కావున చిన్నపిల్లలను ఎవరు పనిలో పెట్టుకోరాదని హెచ్చరించారు.

# ఎన్నికల విధుల వైఫల్యంపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్



**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విధుల్లో నిర్లక్ష్యం వహించి వైఫల్యాలు తలెత్తితే నిబంధనలు మేరకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో ఆర్వోలు, తాసిల్దార్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని చేపట్టారు. ముందుగా జిల్లా పరిధిలోని పాలకొండ సాలూరు కురుపాము పార్వతీపురం నియోజకవర్గం ఆయా నియోజకవర్గ పరిధిలోని చేపడుతున్న ఎన్నికల కార్యక్రమాలపై వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై అప్రమత్తతతో పాటు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు నియమావళి అమలుపై మరింత జాగ్రత్త పడాలని బాధ్యతలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సమయంలో నగదు మద్యం మాదకద్రవ్యాలు హింస ప్రలోభాలు వంటి అంశాలపై దృష్టి సాధించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని తెలిపారు. అన్ని బృందాలకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు వాహనాలకు కమిషన్ విధుల స్టిక్కర్లు అతికించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి వివిధ పార్టీలకు చెందిన ఏజెంట్లు పెన్నులు పెన్సిల్లు సెల్ ఫోన్లు అనుమతించబడవని తెలిపారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ వేసే కేంద్రాల చుట్టూ పక్కల రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. 12,13,15 తేదీలలో శిక్షణ.. ఈనెల 12,13,15 తేదీలలో ఎన్నికల పిఓలు ఏపీవోలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభ, ఇంచార్జ్ డిఆర్ఓ జి కేశవ నాయుడు, ఎస్ డి సి సూర్యనారాయణ, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధి నామ సంవత్సర

# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## : కూటమి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధి నామ సంవత్స రంలో రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని.. సమృద్ధిగా వానలు కురవాలని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రతీ ఇంట ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇళ్లు కళ కళలాడాలన్నారు. మన తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శోభకృత్ నామ సంవత్సరంలో అందరికీ శుభం కలగాలనీ అభిలాషించారు. ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.

# శంబంగ చేసిన అభివృద్ధి విజయానికి సోపానం



**రామభద్రపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం లో ఎమ్మెల్యే సంబంగ్ వెంకట చిన్నప్ప లనాయుడు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశారని వైఎస్ఆర్సిపి మండల యువజన అధ్యక్షులు పత్తిగు ల ఏకనాథ్ అన్నారు మండల పరిధిలోఆ రికతో ట గ్రామంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన సంబంగి ప్రజలు కష్టాలను తెలుసుకొని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో రహదారులు సిమెంటు రోడ్లు సీసీ కాలువలో వంటి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు సంబంగ విజయానికి సోపనాలు అన్నారు బొబ్బిలి రాజులు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా ప్రజలు మాత్రం మళ్లీ వైఎస్ఆర్ సీపీకే పట్టం కడతారని జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ మీసాల ప్రసాదరావు పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** టౌన్ హాల్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఉగాది వేళ పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం పది గంటలకు బ్రహ్మశ్రీ ధర్మపురి గౌరీ శంకర శాస్త్రి చే ఉగాది పంచాంగ పఠనం ఉంటుంది. కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు హాజరు కానున్నారు. ఉగాది వేడుకలకు పార్టీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు విచ్చేయాలని నిర్వాహకులు పిలుపు ఇచ్చారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు



**పలాస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మందస మండలం టంగరపుట్టి , కుసుమాల గ్రామం లో వైసిపి ఖాళీ టిడిపి లోకి చేరిన 100కుటుంబాలు. గిరిజనలను నమ్మించి గత ఎన్నికల్లో మా ఓట్లు తో మంత్రి గెలిచారు. అధికారంలో కి వచ్చాక మా గ్రామాల వైపు చూడనే లేదు. అభివృద్ధి శూన్యం. గతంలో ఎన్నడూ లేనివిధంగా గిరిజనితర కూలాలను గిరిజన లో కల్పించడం లో కిలక పాత్ర పోషించిన మంత్రి ఓటమే లక్ష్యం గా గిరిజనుల అంతా శిరిషమ్మ కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. శిరిష టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రామారావు,డెంబురు, నీలు కుమార్ , ధర్మారావు, క్రిష్ణ రావు, ధంసు, దాసు, ఈశ్వరరావు, విజయ్, ధర్మారావు, చిన్నారావు, సుందర రావు, ఈశ్వరరావు, రాజు, ధనుంజయ, పాపారావు, చిన్న బాబు, మోహనరావు, జయలక్ష్మి, వరలక్ష్మీ, శ్రీలేఖ, మిన్ని, సునీత, గణేష్, సాగర్, గణపతి, ధర్మారావు, ప్రేమనాద్, సురేష్, నరేష్, సుబ్బారావు, శ్రీధర్, నిరంజన్, ధర్మారావు, డిల్లీరావు, మోహనరావు, సంజయ్, భాను ప్రసాద్, ప్రశాంత్, సోమేష్, బాలరాం, కాంతారావు, ఈశ్వరరావు, మల్లేష్, సురేష్, విజయ్, ప్రశాంత్,ఖగేష్, కిరణ్, వెంకటేష్, దనేష్, సోమనాధం, ఈశ్వరరావు, రంగారావు, మోహనరావు, బాలక్రిష్ణ, శ్రీను, హేమన్న, దొర,చిన్న, పవన్, నేతాజీ,కామేశ్వరి, రమేష్ తదితరులు టిడిపి పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో సవర మోహనబాబు, సవర కేధారరావు సవర రంగారావు, సవర ధర్మారావు, సవర నరేష్, సవర నర్సింహులు, సవర శంకర్రావు,సవర విజయ్,సవర పల్గునరావు, మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, లింగరాజు ,రుద్రయ్య, మామిడి తాతారావు, రాంబాబు,తమిరియా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి శిరీష గెలుపుకైముమ్మర ప్రచారం



**పలాస, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం బుడార్శింగి గ్రామ పంచాయతీ పాతకోట, కురడాల, పేడంగో, మహాల్పడ, నర్శింగి పురం గ్రామాల్లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని మండల టిడిపి అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రట్టి లింగరాజు, దేబాసిస్ పండా, బత్తిన తారకేశ్వరరావు, సంతోష్ గౌడ, నీలాంచల్ సాహు, భగవాన్ బిస్వాల్, ఢిల్లీశ్వర దోలాయి, ప్రేమానంద బిస్వాల్, బౌరిగౌడ, బృందావన్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు రాజీనామా



**గొలుగొండ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని పాకలపాడు సచివాలయం పరిధిలో గల వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం, ప్రజాక్షేత్రంలో స్వేచ్ఛగా తమ వంతుగా ప్రజలందరికి జగన్, ఎమ్మెల్యే గణేష్ అన్న చేసిన మంచి పనులును ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్లాలని ఉద్దేశంతో మేమందరం స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని నిర్ణయించుకొని రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.

# ఎన్డీఏ అభ్యర్థుల గెలిపించాలని విస్తృత ప్రచారం



**మాడుగుల, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని వీరనారాయణ, ముకుందపురం, పోతనపూడి, వీరవిల్లి గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి పైల ప్రసాద్ రావు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ వస్తుందన్నారు. మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడవ నెలలో మూడు నెలల పెన్షన్ ఇస్తారని, అలాగే వికలాంగుల పెన్షన్ జూలై నెల నుంచి 6000 చేస్తానని మొదటి సంతకంగా డీఎస్సీ నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ంండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉండూరు రాజు ప్రధాన కార్యదర్శి మట్టా చంటి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, రామకృష్ణతో పాటు వీరనారాయణ సర్పంచ్ కొండ అప్పారావు, మాజీ ఎంపిటిసి ఎర్ర అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ముదినాయుడు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు, ముకుందపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మాలిబాబు, చినమాలిబాబు, సన్నిబాబు, మండల జనసేన ఉపాధ్యక్షుడు రాజు, వీరవిల్లి, పోతనపూడి సర్పంచు సాంబమూర్తి, వీరవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నాగేష్, ఎక్స్ ఎంపీటీసీ ప్రాచీర రమణ తదితరులు పాల్గొన్నారు.


# 800 లీటర్ల బెల్లపు పులుపు ధ్వంసం



**గొలుగొండ, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాతకృష్ణదేవిపేట గ్రామ సరిహద్దుల్లో నాటు సారా తయారు చేసేందుకు ఉపయోగించే ఎనిమిది వందల లీటర్ల బెల్లపు పులుపును ధ్వంసం చేయడం జరిగిందని కేడీపేట ఎస్సై ఎం.ఉపేంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తమ సిబ్బందితో దాడులు నిర్వహించి బెల్లపు పిలుపును ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎవరైనా సంఘ విద్రోహ చర్యలకు పాల్పడిన నాటు సారా తయారీ విక్రయాలు చేసిన అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ చిరంజీవి ఇతర సిబ్బంది పాల్గన్నారు.

# బీసీల అభివృద్ధి కోసమే బిసిల డిక్లరేషన్

## ఏ ఎంసీ మాజీ చైర్మెన్ పైల కోండ్రు



వంగర, ఏప్రియల్ 8, మేజర్‌న్యూస్: బీసీలకు తెలుగు, నారాచంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం వల్లనే న్యాయం (సాధికారత) జరుగు తుందని మాజీ ఏ ఎం సీ చైర్మెన్ పైలవెంకట రమణ,తెలుగు దేశం నియోజక వర్గ నాయకులు కోండ్రు జగదీశ్ అన్నారు.సోమవారం నాడు మండలంలో కోనంగిపాడు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే బీసీ డిక్లరేషన్ లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. బీసీ సామాజికవర్గం, జగన్ రెడ్డి ప్రభుత్వం వల్ల పెద్ద మోసానికి గురైందని వారు ఒక ప్రకటనలో వైసీపీ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ అమలు, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని . బీసీలకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. పీహెచ్సీ పింఛనర్లకు 6 వేలు ఇవ్వ నున్నట్లు వివరించారు. సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామన్నారు.వైసీపీ పాలనలో సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని వారు తీవ్రంగా విమర్శించారు. జగన్ వచ్చాక స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ తగ్గించారని, రేజర్వేషన్ తగ్గించడం వల్ల 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని ధ్వజమెత్తారు. బీసీల కోసం ప్రత్యేక చట్టం తేనున్నట్లు వివరించారు.బీసీల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.రాష్ట్రంలోని పదహారు యూనివర్సిటీ ల్లో ఒక్కటే బీసీలకిచ్చి, మిగతా తదితర వాటిలో సీఎం జగన్ సొంత సామాజిక వర్గం ను నియమించుకున్నారని వారు మండిపడ్డారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ రద్దుచేసిన తెలుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పథకాలను తిరిగి పునఃప్రారంభిస్తారని అన్నారు. నెలరోజుల్లో రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందన్నారు.ఈసమావేశంలో ముందుగా కొనంగిపాడు గ్రామంలో కొన్ని కుటుంబాల వారు వైసీపీపార్టీని వీడి తేదేపాలో చేరారు. వైసీపి పార్టీకి చెందిన గుడివాడ శ్రీను, గుడివాడ రామారావు, గుడివాడ దుర్గం దొర, రామకృష్ణ, దుర్గ,శ్రీను దొర, కోరట్ల సాంబమూర్తి, బౌ రోతు రాము,సత్యం తదితరులకు వారు పసుపు ఖండువాలు వేసి తెలుగుదే శం పార్టీ లోకి అవ్వా నించారు.అనంతరం సైకిల్ గుర్తులపై ఓటువేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఏ ఎం సీ ఛైర్మెన్ పైల వెంకటర మణ,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు,మాజీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాద, ఉదయాన మురళీ కృష్ణ, లచ్చుబుక్త కృష్ణమూర్తి, ఎలకల దుర్గబాబు, బెజ్జిపురపు రవి,మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, సింహా చలం,నర్సింగు,దొర, బెజ్జి పురపు రవి, సింహా చలం, రాంబాబు తదితరు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి

## -ఓటర్లను ఆప్యాయతగా పలకరిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్న దొర
## -ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న మండల వైసీపీ శ్రేణులు



**పాచిపెంట, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పాచిపెంటలో రెండవ రోజు స్థానిక మద్దు వీది నుండి డిప్యూటీ సీ ఎం మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడిక రాజన్న దొర సోమవారం ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఓటర్లను, మహిళలను ఆప్యాయతగా పలకరిస్తూ కలుస్తూ మరొక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిపించాలని తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సాలూరు నియోజకవర్గంలో 11వందల కోట్ల రూపాయలుతో రహదారులు, వంతెనలు అభివృద్ధి పనులు చేశామని మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి పీడిక రాజన్న దొర ఏమిటో చూపిస్తానని అన్నారు. రాజన్న దొర ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసి మీకు న్యాయం జరిగిందని అనిపిస్తే వైఎస్ఆర్సిపి పార్టీకి ఓట్లు వేయ్యాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్న మాటలను మరొక్కసారి ప్రజల ముందు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాల అందించి భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్ర కీర్తిని జగన్మోహన్ రెడ్డి అందించారని ఆయన ప్రచారంలో వినిపించారు. పాచిపెంటలో రెండవ రోజు పర్యటన ప్రారంభించిన పీడిక రాజన్న దొర ఇంటింటికి వెళ్లి తనకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా త్యేడ వీధిలో చింతపండు చేస్తున్న మహిళలతో మమేకమై వారి కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేదవాడికి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే పథకాల అందించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పెద్ద బజారు జంక్షన్ వద్ద స్థానిక వైసీపీ నాయకులు డోల బాబ్జి మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఈ ఐదు సంవత్సరాల లో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, వైస్ ఎంపీపీ కోరిపల్లి రవీంద్రనాథ్, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి డోల బాబ్జీ, పాచిపెంట వీరం నాయుడు, ఎంపీటీసీ దండి ఏడుకొండల రావు, మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయల గౌరీశ్వరరావు, మీసాల ఆదినారాయణ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవం



**మాకవరపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం గ్రామంలో శ్రీనూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వేల మందికి అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ధర్మకర్త పోలిరెడ్డి చిన్న అధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# కొత్తరేగా శివాలయంలో చోరీ ఉండిని దోచుకెళ్లిన దొంగలు

**రామభద్రపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో కొత్తరేగా గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర శివాలయంలో ఆదివారం రాత్రి దొంగలు ఉండిని దోచుకు వెళ్లారని గ్రామస్తులు తెలిపారు సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు ఆలయ పరిసరాలలో పరిశీలించారు హుండీలో ఎంత నగదు ఉందని విషయంపై ఆరా తీశారు.

# లాగిన్ నుంచి వెంటనే తొలగించాలి



**మాకవరపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** రాజీనామాలు చేసిన వాలంటరీలను పంచాయతీ కార్యదర్శుల లాగిన్ నుంచి వెంటనే తొలగించాలని మాకవరపాలెం మండల టీడీపీ నాయకులు కోరారు. ఎంపీడీఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ రాజీనామాలు చేసిన వాలంటీర్లను పంచాయతీ కార్యదర్శుల లాగిన్ లో నుంచి ఇంకా తొలగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

సూర్య



## అంబేరుపురంలో ఘనంగా నూకాంబిక అమ్మవారి ఉత్సవం



**చోడవరం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో. కొత్త అమావాస్య సందర్భంగా నూకాంబిక అమ్మ వారీ ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కొత్త అమావాస్య సందర్భంగా అంబేరుపురంలోని కొండపైన గల నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారి సమర్పించి ధూప, దీప, నైవేద్యాలతో పూజలు జరిపారు. మగత కల్లాల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అంబేరుపురం మగతా కల్లాలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు శరగడం లక్ష్మీ నాగేశ్వరరావు, విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మగతా కల్లాలు యువత, అంబేరుపురం, గోవాడ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దిగజారిపోతున్న చింతపండు ధం



**దేవరాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** చింతపండు ధర వారం వారం దిగజారిపోతుంది. గత రెండు వారాలుగా 10 కిలోలు రూ.600 నుంచి రూ 700 వరకు ధర పలకగా ఈ వారం రూ 450 నుంచి రూ 500 కు దిగిపోయింది. ఆదివారం జరిగే సంతకు దేవరపల్లి మండలంలో నాలుగు గిరిజన పంచాయతీలు, అనంతగిరి మండలంకు చెందిన నాలుగు పంచాయతీల గిరిజనులు చింతపండు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. గత రెండు వారాల నుంచి పది కిలోల చింతపండు రూ.700 వరకు ధర పలికింది. ఈ వారం 2000 టన్నుల వరకు చింతపండు వచ్చింది. అయితే వ్యాపారులు, వినియోగదారులు ఇల్లు అవసరాల కోసం ఏడాదికి సరిపడా కొనుగోలు చేస్తుంటారు. సుదూర ప్రాంతాల నుంచి గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన నాగయ్యపేట, సీతంపేట, కాశీపురం, శ్రీరాంపురం, గంగవరం, పెదనందిపల్లి, వెంకటరాజపురం, తెనుగుపూడి గ్రామాల నుంచి రైతులు చింతపండు తెచ్చారు. ఒక్కసారిగా ధర తగ్గిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## పద్మనాభం మండలంలో కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాల పరంపర



**పద్మనాభం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో గ్రామ వాలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతున్నాయి. సోమవారం కోరాడ గ్రామం నుండి ఇరవై మూడు మంది వాలంటీర్లు తమ పదవులకు రాజీనామ చేసిన పత్రాలను ఎంపిడిఓ బి.శైలజకి అందజేశారు. ఇప్పటికి మద్ది, రెడ్డపల్లి, పద్మనాభం, కోరాడ గ్రామాల నుండి అరవై మూడు మంది వాలంటీర్లు రాజీనామాలు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే రాజీనామాలు చేసిన అనంతరం మండల నాయకులను వారు కలిసారు. దీంతో నాయకులు ఎంపీపీ రాంబాబు,పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ రోజునుండి గ్రామాలలో ఇంటింట ప్రచారం చేసి అవంతి శ్రీనివాసరావును గెలిపించాలని కోరారు.

## ఓటు వినియోగం పై కళాజాతర టీం పూడిమడక, దిబ్బపాలెం గ్రామంలో ప్రదర్శన కార్యక్రమం

**అచ్చుతాపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో పూడిమడక దిబ్బపాలెం గ్రామాల్లో సోమవారం ఓటు ఎలా వినియోగం చేసుకోవాలని రెండు గ్రామాల్లో ప్రజలుకు కళా జాతర టీం వారు ప్రోగ్రాం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం పంచాయితీ సెక్రటరీ విఓఎ సిసిలు పాల్గొన్నారని మండల డెవలప్మెంట్ అధికారి తెలిపారు.

## చోడపల్లి, తంతడి నుంచి 40 మంది వాలంటీర్లు రాజీనామా

**అచ్చుతాపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి, తంతడి పంచాయతిలనుంచి 40 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. చోడపల్లి నుంచి 29వాలంటిరలకు 28 మంది తంతడి 12కు 12 మంది స్థానిక ఎమ్ డి ఓ ఆఫీసులో ఎమ్ డి ఓ కు రాజీనామా పత్రాలను అందజేశారు.

## చోడపల్లిలో వైఎస్సార్ పార్టీ వార్డు మెంబర్, యువకులు జనసేన పార్టీలో చేరిక



**అచ్చుతాపురం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ 7వ మెంబర్ గెంజి అప్పలరాజు పార్టీని వీడి 10 మంది యువకులుతో జనసేన పార్టీ నాయకులు యలమంచిలి ఉమ్మడి అభ్యర్థి సుందరుపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు అలాగే తంతడి, రాజానపాలెం, పూడిమడక పంచాయతిల నుంచి భారీగా జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుందరుపు విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో రామదాసు ,జనపరెడ్డి శ్రీను,పూడిమడక ఎమ్ పి టి సి పోలావరుపు పారునాయుడు,ద్వారుపురెడ్డి బాబ్జీ, కోరుపోలు చిన్నా రావు, యు వకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా

### పార్టీ కార్యకర్తల సమావేశంలో సి.ఎం. రమేష్



**చోడవరం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** వనరులున్న అభివృద్ధిలో చోడవరం నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని, తనను గెలిపిస్తే ఢిల్లీ పెద్దల సహకారం, ప్రభుత్వ సహకారంతో పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని బిజెపి, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. చోడవరంలో సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏపీ జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు , ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఇటీవల గాంధీ గ్రామంలో బుచ్చిబాబు టైల్స్ షాప్ పై జీఎస్టీ అధికారులు దాడులు చేయడంపై స్పందించారు. కేసులకు భయపడేది లేదని, ఈ రాష్ట్ర అధికారులు టిడిపి,జనసేన, బిజెపి నాయకులను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్నారన్నారు. తను నమ్మిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన సహించేది లేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైతే ప్రభుత్వంతో పనిలేకుండా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి అనుబంధ ఎథనాల్ పరిశ్రమ తీసుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తా అన్నారు. ఎంపీగా నన్ను గెలిపిస్తే, అందరికీ అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల టిడిపి అభ్యర్థి పైల ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కని శెట్టి మత్స్యరాజు, పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, ఏడువాక లక్ష్మణ్ కుమార్, జెట్టి మాణిక్యం, బుచ్చయ్యపేట, రావి కమతం, రోలుగుంట మండలానికి చెందిన బిజెపి ,జనసేన ,టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఒకటో వార్డులో అవంతి ప్రచారం



**భీమునిపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు పిలుపు మేరకు వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం 1వ వార్డు లో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. 22వ రోజు 1వ వార్డు లో జరిగిన గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా - యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేసిన భీమిలి వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ర్యాలీ తరలివచ్చారు. ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను యంయల్ఏ గా బొత్సా ఝాన్సీ గారిని పార్లమెంట్ సభ్యురాలు గా గెలిపించడానికి మీరు సిద్దమా అని అవంతి ప్రజలను అడగ్గానే మేమంతా సిద్దం అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలి లో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీ గా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మధ్య ఉండి వారి కి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని, ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని,చాలా మంది భీమిలి లో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియా లో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు.వారందరికి నేను చెప్పేది ఒకటే అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియా లోనే మీ లేనిపోని ఆరోపణలు లోనో కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది.ఇదే భీమిలి నియోజకవర్గం లో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలు ను చాలా వరుకూ పరిష్కారం చేయడం జరిగింది అని,ఈ 5ఏళ్ళ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటు తో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని,గత ప్రభుత్వాలు పాలనలో సం కి ఒక నియోజకవర్గం కి కేవలం 4 కోట్లు మాత్రమే నిదులు మంజూరు చెసే పరిస్థితి ఉండేదని,వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూ మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరితలో ఇదే ప్రపథమం అని, జీవియంసి మధురవాడ జోన్ లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది అని,గడప గడప లో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది అని,మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని,ఎలక్షన్ కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలు గా భీమిలి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని గతంలో రెండు సార్లు ఇదే భీమిలి లో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో?? జీవియంసి 1వ వార్డు వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయూత నిచ్చే ఆప్తుడు టైలర్ ఆర్ కె మృతి

### పట్టణంలో విషాదం పలువురు ప్రముఖులు ఘన నివాళి



**పాడేరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** పాడేరు పట్టణంలో అందరికి సుపరిచితుడు, అందరి మన్ననలు పొందిన వ్యక్తి,బ్రతుకు తెరువుకు టైలర్ వృత్తి కాని ప్రవృతి మాత్రం కష్టమొచ్చినా వారికి చేయూత నిచ్చే ఆప్తుడు రాజు ఆర్ కె(48) టైలర్,గత వారం క్రితం తాను పనిచేస్తున్న టైలరింగ్ దుకాణంలో హటాత్తుగా హై బి పి రావడంతో బ్రెయిన్ స్ట్రోక్ తో కుప్పకులి పోయాడు. సహచర టైలర్స్ వెను వెంటనే జిల్లా ఆసుపత్రి కి తరలించారు. కాని పరిస్థితి విషమంగా ఉండంతో హుటాహుటిన విశాఖ కె జి హెచ్ కు తరలించి మెరుగైన వైద్యాసేవలు అందించినప్పటికి పరిస్థితి విషమించి ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన వెంటనే పట్టణ వాసులు దిగ్భ్రాంతికి గురైయ్యారు. పట్టణమంతా విషదా ఛాయలు అలుముకోంది. ఎవరికి కష్టమొచ్చిన తనకు తెలియడమే ఆలస్యం వెంటనే వారి వద్ద చేరుకొని తనదైన శైలిలో వారికి మనో దైర్యం నిచ్చి కలిగిన కాడికి చేతిసహాయం చేసే రాజు ఆర్ కె కు ఇంత కష్టం రావడం ఏమిటని, తన సేవాను కూడా ఆ భగవంతుడు గుర్తించ లేదాని పలువురు కన్నీటి పర్యాంతామయారు. మరో ప్రక రాష్ట్ర వైసీపీ చేనేత కార్మిక సంఘం సెక్రెటరీ గా కూడా చేస్తూ చేనేత కార్మికులకు, చేదోడు వాదోడుగా వుండే వాడు.మృతదేహం ఆదివారం తెలిరుజాము పాడేరు లో తన నివాసానికి తీసుకోని రాగ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి టిడిపి పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లు రమేష్ నాయుడు,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వ రాజు, అలాగే ప్రముఖులు ఎ అప్కో చైర్మన్ గంజి చిరంజీవి,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి ఉమ్మడి జిల్లాల వైసిపి కోఆర్డినేటర్ సురిశెట్టి సూరిబాబు, కొప్పల రమేష్ తదితరులు ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే పాత్రికేయులు,పాడేరు పద్మశాలి సంఘ సభ్యులు, టైలర్స్ యూనియన్, వర్తక సంఘం సభ్యులు పల్లు రాజకీయ నాయకులు పాలుగున్నారు.కాగా మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## పోలింగ్ విజయవంతం చేసే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత



**పాడేరు, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను విజయవంతం చేసే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులపైనే ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. స్థానిక ఎపి గురుకుల కళాశాలలో అరకు నియోజక వర్గం హుకుంపేట మండలం, పాడేరు నియోజక వర్గం పాడేరు మండలం ప్రెసైడింగ్ అధికారులకు సోమవారం నిర్వహించిన మొదటి విడత ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పది తరగతి గదులలో పాడేరు మండలానికి చెందిన 190 మంది హుకుంపేట మండలం 233 మంది ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. శిక్షణా తరగతి గదులను సందర్శించి ప్రెసెంగింగ్ అధికారులతో మాట్లాడుతూ... నమ్మకంతో విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. శిక్షణలో అందిస్తున్న ఈ ఎంలు, వివిపాట్, కంట్రోల్ యూనిట్ నిర్వహణ, 17 ఎ రిజిష్టరు నిర్వహణపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని చెప్పారు. అన్నీ తెలుసు, చాలా ఎన్నికలు నిర్వహించామని అనుకోకుండా ప్రతీ అంశాన్ని నేర్చుకోవాలని స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణపై పంపిణీ చేసిన పుస్తకాలను క్షణ్ణంగా పదే పదే చదవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నామనే విషయం గుర్తించుకుని మనసా వాచా కర్మణా పని చేయాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, నిబంధనలు అమలు చేసి ఎటువంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని స్పష్టం చేసారు.

**పోలింగ్ ప్రక్రియలో విషయ పరిజ్ఞానం ముఖ్యం**

పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్ ముందుగా అసెంబ్లీ స్థాయి మాష్టర్ ట్రైనర్లతో (ఎ.ఎల్. ఎం.టిలు) సమావేశం నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి సంపూర్ణ విషయ పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన మొబైల్ యాప్లపై తగిన విధంగా శిక్షణ అందించి అవగాహన పెంచాలని తెలియజేసారు. పోలింగ్ నిర్వహణపై వీడియోలను వీక్షించడం వలన అవగాహన పెరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో రహస్య పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలక మన్నారు. ఓటరు కంపార్టుమెంట్లోకి వెళ్లి ఓటు వేసిన తరువాత బీప్ శబ్దం వస్తుందని దానిని తప్పని సరిగా వినాలని సూచించారు. పోలింగ్ బూతులో ఉన్న ఎన్నికల అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. చెక్ లిస్టు, పి. ఓ డైరీ సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. సెక్టర్ అధికారులు వద్ద రెండు ఈవి ఎం పరికరాలను రిజర్వులో ఉంచడం జరుగుతుందని, ఎక్కడైన ఈవి ఎంలు పనిచేయక పోతే వెంటనే మార్చాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. వి. ఎస్. శర్మ, పాడేరు తాహాశీల్దార్ టి. కల్యాణ చక్రవర్తి అరకు వ్యాలీ తాహాశీల్దార్ సోమేశ్వరరావు, పలువురు మాష్టర్ ట్రైనర్లు, సెక్టర్ అధికారులు 423 ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల నిర్వాహనపై బి.ఎల.ఒ,వి.ఆర్.ఒ.లకు అవగాహన



**పద్మనాభం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో ఇరవై రెండు గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికలల పోలింగ్ కేంద్రాల నిర్వాహనపై సోమవారం తహాశీల్దారు డి.వెంకట్రావు బి.ఎల.ఒ, వి.ఆర్.ఒ.లు, సెక్టార్ అధికారలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని ముందుగా చూసుకోవాలని ఆయన సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆయన అన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఓటర్లకు నీడని కల్పించే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి టి.యోగి,ఈ ఒ ఆర్ డి, పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త అమావాస్య వేడుకలు



**జి.మాడుగుల, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్త అమావాస్య వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ వేడుకలు ఈ ఏడాది రాసకొండమ్మ గుహల సముదాయంలో నిర్వ హించారు. బొయితెలి పంచాయితీ లో ఉన్న ఈ గుహలో వెలసిన రాచ కొండ మ్మ దేవతను స్థానిక ప్రజలకు ఎంతో నమ్మకమైన దేవతగా పూజిస్తూ ఉంటారు.ప్రతి ఏడాది ఉగాది నాడు మాత్రమే ఇక్కడ వేడుకలు నిర్వహిస్తుండడంతో అధిక సంఖ్యలో ప్రజలు అక్కడ చేరుకుని తమ ముదుపులను చెల్లించుకున్నారు. మొదటి రోజు పూజలు నిర్వహించి రాచకొండమ్మ తల్లికి నైవేద్యం కోసం గుహల్లో నీటిని స్థానిక పూజారి సేకరిస్తారు గుహలలో కొంతమేరకు నీటి అలలు వచ్చి సుమారు లీటర్ నీటిని పూజారి సేకరించిన అనంతరం భక్తులు చూస్తుండగానే మిగతా నీరు వెనక్కి వెళ్తున్నట్టు కనుమరుగు కావడం అక్కడ విశేషం. ఇది రాచ కొండమ్మ తల్లి మహిమగా చెప్పుకుంటున్నారు. దీనితో ఇక్కడ భక్తులు తండా పతండాలుగా వచ్చి తల్లిని దర్శించుకుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా స్థానికులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ ఏడాది వివిధ రకాల క్రీడాపోతులతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కామేశ్వరరావు తెలిపారు.

## 16న పద్మనాభం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**పద్మనాభం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 16 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ బి.శైలజ చెప్పారు. ఉదయం పది గంటలకు జరగనున్న ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపిటీసీలు,సర్పంచలు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## గ్రామాల్లో ఘనంగా నూకాంబిక జాతర మహోత్సవాలు



**దేవరాపల్లి, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం. అలమండ, ఏ. కొత్తపల్లి, మామిడిపల్లి, కాశీపురం తదితర గ్రామాలలో సోమవారం నూకంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఏ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి గుర్రపు పరుగు పందాలు రసవత్తరం సాగాయి. ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో గుర్రాలు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు భారీగా నగదు బహుమతులను సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ అందజేశారు. అదేవిధంగా ఎం. అలమండలో జిల్లాస్థాయి ఎడ్ల బళ్ళు పరుగు ప్రదర్శన జరిగింది.మామిడిపల్లిలో జిల్లాస్థాయి కోలాట పోటీలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## పొట్నూరులో ఘనంగా నూకాంబిక అనుపోత్సవం



**పద్మనాభం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో పొట్నూరు గ్రామ పొలిమేరల్లో నూకాంబిక చెరువు వద్ద కొలువు దీరిన నూకాలమ్మతల్లి అనుపోత్సవంను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఆనవాయితీ ప్రకారం సాయంత్రం గ్రామంలో ఉన్న చతకం పట్టు వద్ద అమ్మవారి ప్రతిమలకు గ్రామ ప్రజలు విశేషంగా పూజలు చేసారు. అలాగే దీప దూప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం గ్రామానికి కిలోమీటరన్నర దూరంలో రెడ్డిపల్లి వద్ద ఉన్న అమ్మవారి గుడుకి రథాలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలి వెల్లి అనుపోత్సవంను నిర్వహించారు. అలాగే అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అయితే ఉగాదినాడు ఆలయం వద్ద బారీ జాతర జరగనుంది.

## దేవుని కనపాకలో సారా ఉటలు ధ్వంసం



**గుర్ల, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో దేవుని కనపాక గ్రామంలో సారా తయారు చేస్తున్న వ్యక్తులపై సోమవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. గుర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాస్కరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. నాటు సారా తయారు చేసే ప్రాంతాలపై ఒక్కసారిగా పోలీసులు దాడులు నిర్వహించారు దేవుని కనపాక ఇంటి పేట గవిడిపేట రెడ్డి పేట ముద్దాడ పేట మునకాల పేట తదితర ప్రాంతాలలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నాటు సార తయారు చేసిన తెలిస్తే చర్యలు తప్పమన్నారు వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు ముఖ్యంగా దేవుని కనపాక ప్రాంతాల్లో నాటుసార తయారీ కేంద్రాలు ఎక్కువగా ఉన్నట్లు తమ దృష్టికి వస్తుందని వెంటనే మానుకోవాలని గ్రామస్తులకు హితువు పలికారు ఎన్నికల సమయం కాబట్టి ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా నాటు సారా ఓటర్లను ధ్వంసం చేశారు సుమారు 1000 లీటర్లు తయారీ పరికరాలను ఊ ట్లను ధ్వంసం చేశారు.